

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
వార్త

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, నవంబరు 18, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి మంగళవారం సాయంత్రానికి 6505 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 73.829టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 200, ఎన్ఎఫ్‌సికి 150, పెన్నా డెల్టాకు 0, కండలేరు వరద కాలువకు 560 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 100.012 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# జాతీయస్థాయి అవార్డు అందుకున్న కలెక్టర్ హిమాన్షు శుక్ల

- న్యూఢిల్లీలో కేంద్ర జల శక్తి మంత్రి సి ఆర్ పాటిల్ చేతుల మీదుగా జాతీయ స్థాయి అవార్డు
- దేశస్థాయిలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు ప్రత్యేక గుర్తింపు





**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 18, ప్రభాతవార్త:** దేశ స్థాయిలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రత్యేక గుర్తింపు పొందింది. జల్ సంచయ్ జన్ భగీదారీ కార్యక్రమంలో భాగంగా వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాల పెంపుతో పాటు జల సంరక్షణలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల నేతృత్వంలో అధికారుల పనితీరుకు జాతీయ స్థాయిలో అవార్డు లభించింది. మంగళవారం న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర జల శక్తి మంత్రి సిఆర్ పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల జాతీయ స్థాయి అవార్డు అందుకున్నారు. జిల్లా కలెక్టర్‌తో పాటు డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాభవాని కూడా అవార్డు స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు.

**5502 జల సంరక్షణ పనులు సమర్థవంతంగా చేపట్టినందుకు జాతీయ స్థాయిలో అవార్డు**

నీటి సంరక్షణ కార్యక్రమాల్లో విశిష్ట ప్రతిభ కనబర్చిన నెల్లూరు జిల్లాకు దేశ స్థాయిలో జల్ సంచయ్ జన్ భగీదారి 1.0 జాతీయస్థాయి అవార్డు లభించింది. జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకమైన జల్ సంచయ్ జన్ భగీదారీ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేసినందుకు, నీటి భద్రతతో కూడిన భవిష్యత్తు కోసం నీటి సంరక్షణ సమర్థవంతంగా అమలు చేసిన నేపథ్యంలో సౌత్ జోన్‌లో జిల్లాకు ఈ పురస్కారం లభించింది. 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో నెల్లూరు జిల్లాలో ఉపాధి హామీ పథకం క్రింద ఫారం పాండ్లు 856, ఇంకుడు గుంటలు 3,495, ఊట చెరువులు 112, చెక్ డ్యాములు 166, డగౌట్ పాండ్లు, వాటర్ హార్వెస్టింగ్ పాండ్లు 512, రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు 54, రింగ్ ట్రెంచులు 12, సరిహద్దు కందకాలు 34, నీటి నిల్వ కందకాలు 14, చెరువుల పూడికతీత పనులు 247, మొత్తం 5,502 భూగర్భ జలాల రీఛార్జ్ పనులు చేపట్టడం ద్వారా ఈ అవార్డును సాధించారు. జల్ సంచయ్ జన్ భగీదారి అంటే ప్రభుత్వ యంత్రాంగం సమష్టిగా పనిచేసి ప్రతి నీటి చుక్కను సంరక్షించడం, భవిష్యత్తు తరాల కోసం నీటి భద్రతను కాపాడడానికి నీటి సంరక్షణలో ప్రజల భాగస్వామ్యంగా జరిగిన ఈ కార్యక్రమాల ద్వారా వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల రీఛార్జ్, నీటి కొరత నివారణ, ప్రజల్లో నీటి ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడం జరిగింది.

# భక్తులకు దేవాదాయ శాఖపై నమ్మకం కలిగించేలా ఆలయాల అభివృద్ధికి కృషి చేయండి



- ఆలయాల్లో జరిగే తప్పులను భగవంతుడు చూస్తున్నాడనే భయం, భక్తితో పని చేయాలి
- సమాజ హితం కోసం పని చేసే శాఖ దేవాదాయశాఖ
- అధికారం చేపట్టిన 18 నెలల్లో అనేక సంస్కరణలతో దేవాదాయశాఖ ప్రక్షాలనకు శ్రీకారం చుట్టాం
- రాష్ట్రంలో ఆలయాలను ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- కోట్లాది రూపాయలతో పురాతన ఆలయాల పునర్నిర్మాణ పనులు
- రాష్ట్రంలో 603 కోట్లతో 498 ఆలయాల అభివృద్ధి పనులు చేపడుతున్నాం
- నెల్లూరు జిల్లాలో 58 ఆలయాల పునర్నిర్మాణానికి రూ.118.45 కోట్లు
- దేవాదాయ అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేసి ఆలయాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి
- దేవాదాయశాఖ సమీక్షలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**నెల్లూరు, నవంబర్ 18, ప్రభాతవార్త-వైద్యం** భక్తులకు దేవాదాయ శాఖపై నమ్మకం, భగవంతునిపై ప్రగాఢ విశ్వాసం కలిగించేలా దేవాదాయ శాఖ అధికాఉలందరూ భగవంతుని సేవలో చిత్తశుద్ధితో పని చేస్తూ, ఆలయాల అభివృది లో కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపుని చ్చారు. మంగళవారం ఉదయం నెల్లూరు సంతపేట లోని క్యాంపు కార్యాలయంలో నెల్లూరు జిల్లాలోని దేవాదాయశాఖ అధికారులు, ఇంజనీర్లు, స్తపథుల తో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ఆలయాల పునర్నిర్మాణ పనులు, ధూప దీప నైవేద్యం పథకం అమలు, గ్రామ దేవతల ఆల యాల నిర్మాణాలపై చర్చించి అధికారులకు దిశాని ర్దేశం చేశారు. మంత్రి ఆనం మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో ఆలయాల ప్రతిష్ఠ దిగజారిందని, మళ్లీ తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన 18 నెలల్లోనే ఆలయాల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టి, ఆలయాల పవిత్రతను కాపాడుతూ భక్తులకు భగవంతుని సాక్షాత్కారం చేయడమే ఆలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ధూపదీప నైవేద్యం స్కీం ద్వారా చిన్న ఆలయాలకు ఇస్తున్న రూ.5వేల నగదును రూ.10 వేలకు పెంచి అందిస్తున్నట్లు చెప్పారు. ఆలయా ల్లోని అర్చకులకు రూ.10వేలు నుంచి రూ.15వేలు పెంచి అందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 27 వేల ఆలయాలున్న మంత్రి, ప్రతి ఆలయం బాధ్యతను ప్రభుత్వ తీసుకుని ఆ ఆలయాల ఆలనాపాలన చూస్తుందన్నారు. ఆలయా లకు పాలకవర్గాలను కూడా నియమిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం నియమించిన పాలకవ ర్గాల గడువు సమయం తీరే వరకు కూడా ఆ పాలకవర్గాలనే కొన సాగించాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచిం చారని చెప్పారు. కక్ష సాధింపు చర్యలకు తమ ప్రభుత్వం పాల్పడదని, ప్రోత్సహిం చదని మంత్రి చెప్పారు. పారదర్శకంగానే పాలకవ ర్గాలను నియ మిస్తున్నట్లు చెప్పారు. ఆలయాలను మచి ఆలోచనా దృక్పథంతో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ఉండాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించినట్లు చెప్పారు.

**కాశీ బుగ్గ తరహా ఘటనలు జరగకుండా చర్యలుఐ**

కాశీ బుగ్గ తరహా ఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. ప్రైవేటు ఆలయ నిర్మాణాలపై దేవాదాయవాఖ అధికారుల పర్యవేక్షణ ఉండేలా త్వరలోనే చట్టం తీసుకొస్తున్నట్లు మంత్రి చెప్పారు. అలాగే అన్ని జిల్లాల్లో ప్రైవేటు ఆలయాల జాబితాను సిద్ధం చేసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు దేవాదాయ శాఖ అధికారుల వద్ద ఉంచుకోవాలని, ఆయా ఆలయాల్లో జరిగే ఉత్సవాలు, పండుగల సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ అధికార యంత్రాంగం సహకారం అందించేలా చర్యలు తీసుకున్నట్లు మంత్రి వివరించారు.

**ఆలయాల్లో ఏ తప్పులు జరిగినా శిక్షలు తప్పవు**

భగవంతుని ఆరాధ కేంద్రాలైన ఆలయాల్లో ఎవరు ఎటువంటి తప్పులు చేసిన శిక్షలు తప్పవని మంత్రి ఆనం రామానారాయణరెడ్డి అన్నారు. ఆగమశాస్త్ర విషయాల్లో కేవలం వేదపండితులు, ఆలయ అర్చ కులకే పూర్తి నిర్ణయాధికారాలు ఉంటాయని, అధి కార యంత్రాంగానికి స్థానం లేదని, కేవలం పరిపా లనా పరమైన అంశాల్లో మాత్రమే అధికారుల ప్రమేయం ఉండేలా చట్టం తీసుకొచ్చినట్లు చెప్పారు. తిరుమల కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరుని ఆలయంలో కల్తీ నెయ్యి, పరకామణి దోపిడీ విష యాల్లో గత ప్రభుత్వ పాలకుల అక్రమాలు వెలుగు చూశాయని, ఇకనైన బాధ్యతగా ప్రవర్తించాలని హితవు పలికారు. ఆలయాల్లో తప్పులు జరిగితే భగవంతుడూ చూస్తూ ఉంటాడన్న భయం, భక్తి, శ్రద్ధతో ఆలయాల అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలని ఈ సందర్భంగా మంత్రి అన్నారు.

**రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాల పునర్నిర్మాణ పనులకు నిధులు మంజూరు**

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పురాతన, చారిత్రాత్మక ఆలయాల పనర్నిర్మాణాలకు కోట్లాది రూపాయలను మంజూరు చేసినట్లు చెప్పా రు. గత 15 ఏళ్లలో 210 ఆలయాలకు 234 కోట్లు మంజూరు చేస్తే, తమ ప్రభుత్వం కేవలం ఈ నెల 18 నెలల పాలనలో 288 ఆలయాలకు 221 కోట్ల ను మంజూరు చేసినట్లు చెప్పారు. గతంలో ఉన్న పాతవి, తాము మంజూరు చేసినవి అన్నీ కలిపి సుమారు 498 ఆలయాల అభివృద్ధికి 603 కోట్ల రూపాయలను దేవాదాయశాఖ, దాతల సహకారం తో ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు.

**నెల్లూరు జిల్లాలో 58 ఆలయాల్లో పునర్నిర్మాణ పనులు**

నెల్లూరు జిల్లాలో 58 ఆలయాల పునర్నిర్మాణ పనులు చేపడుతున్నట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. ఒక్క నెల్లూరు జిల్లాలోనే 118.45 కోట్ల నిధులను ఆలయాల అభివృద్ధికి ఖర్చు చేస్తున్నామని మంత్రి చెప్పారు. ధూపదీప నైవేద్యం స్కీం ద్వారా జిల్లాలో 141 ఆలయాలకు ప్రతి నెల రూ.10వేలు అర్చకుని ఖాతాకు జమ చేస్తున్నట్లు చెప్పారు. సోమశిల సోమేశ్వరస్వామి, అమ్మవారి ఆలయాలు, నెఊల్లరు వేణుగోపాలస్వామి, నవాబుపేట శివాలయం, ఇరుకళల అమ్మవారి ఆలయం, రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయం, ఉదయగిరిలోని వేణుగోపాల స్వామి ఆలయం, నర్రవాడ వెంగమాంబ ఆలయం, బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయాల అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ,బీసీ కాలనీలోని గ్రామదేవతల ఆలయాలు, రామాలయాల నిర్మాణాలు, మరమ్మత్తులకు 5 లక్షల చొప్పున 78 ఆలయాలకు నిధులు మంజూరు చేశామని, వీటి త్వరగా పూర్తి చేయాలని అధి కారులకు సూచించారు. ఆధ్యాత్మికంగా, పర్యాటకం గా ఆలయాలను అభివృద్ధి చేస్తూ, సనాతన హింధూధర్మం, ఆలయాల పవిత్రతను కాపాడుతూ భక్తుల జయజయధ్వానాలతో ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలు దేదీప్యమానంగా వెలుగొందేలా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పునరుద్ఘాటించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా దేవాదాయశాఖ అధికారి కోవూరు జనార్ధన్‌రెడ్డి, అన్ని ఆలయాల ఈవోలు, ఇంజనీర్లు స్తపథులు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు బానిస కావొద్దు

అదనపు ఎస్పీ సిహెచ్ సౌజన్య



**నెల్లూరు క్రైమ్, నవంబర్ 18, ప్రభాతవార్త :** మత్తు పదార్థాల వాడకంతో నూరేళ్ల జీవితాన్ని నాశనం చేసుకోవద్దని జిల్లా అదనపు ఎస్పి సిహెచ్ సౌజన్య పేర్కొన్నారు. యస్‌పి అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించి 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం పోలీసు అధికారులు, దిశవీ సిబ్బందిచే ఏఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు. మాదకద్రవ్యాల దుష్ప్రభావం నుండి ప్రజలను, ముఖ్యంగా యువతను రక్షించడమే దీని ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. జిల్లాను మాదకద్రవ్యాల ప్రభావం నుండి సంపూర్ణంగా విముక్తం చేయడానికి ప్రతిజ్ఞ చేస్తున్నామని, దీని కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. ప్రతిజ్ఞలో యువత తమ దేశాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చడంలో భాగస్వాములవుతామని, తమ శక్తి మేరకు సహకరించేందుకు సిద్ధమని ప్రకటించారు. పిల్లల భవిష్యత్తు కూడా నాశనం అవుతుందని, యువత, విద్యార్థులు చెడు స్నేహాలతో ప్రారంభించిన మాదక ద్రవ్యాల వినియోగం వారి భవిష్యత్ ను నాశనం చేస్తుందన్నారు. డి.ఎస్.పి, చంద్రమోహన్, ఏఓ చంద్రమౌళి, సీఐలు శ్రీనివాస రెడ్డి, లక్ష్మణ రావు, ఈగల్ బృందం, కళాశాల విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# 41మంది కి సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణి



**కావలి, నవంబర్,18, ప్రభాతవార్త :** వివిధ వ్యాధులపై చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కావలి నియోజకవర్గం లోని 758 మంది కి ఇప్పటి వరకు 6,58,26,582 కోట్ల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలియజేశారు.స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం 41 మంది లబ్ధిదారులకు 27,28,936 రూపాయల చెక్కులు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు రాష్ట్రంలోనే సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీలో కావలి ప్రథమన్నారు.వైద్యానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నారు.మొత్తం1078 అప్లికేషన్లు వచ్చాయని వాటిలో ఇప్పటివరకు 758 మందికి ఇవ్వడం జరిగిందన్నారు.మిగిలిన వారికి కూడా త్వరలోనే అందజేస్తామని తెలియజేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుండి కావలి నియోజకవర్గన్నీ అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నామన్నారు.రాష్ట్రం లోటు బడ్జెట్ లో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలు కంటే ఎక్కువ పథకాలు ఇస్తున్నారన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీలో జిల్లాలోనే ప్రథమ స్థానం లో ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెవెన్యూ సిబ్బందితో వారంతపు సమీక్ష

- ప్రతి రోజు 8 గంటలనుండి సాయంత్రం వరకు రెవెన్యూ సిబ్బంది పనిలో ఉండాలి



**నెల్లూరు కార్పొరేషన్,నవంబర్ 18,ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలకసంస్థ కమిషనర్ వై.ఓ నందన్ వారాంతకు సమీక్షా సమావేశంలో భాగంగా రెవెన్యూ సిబ్బందితో కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో భాగంగా పబ్లిక్ సర్వీసెస్ రిక్వెస్టు నిర్దేశించిన సమయం లోపల పూర్తి చేయవలసినదిగా ఆదేశించారు. ఇంకా రెండవ అర్ధ సంవత్సరం ముగింపు వంద రోజులు మాత్రమే ఉన్నదని కావున రోజు కోటి రూపాయలు రెవిన్యూ కలెక్షన్లు వచ్చేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. రెవెన్యూ సిబ్బంది అందరూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం వరకు నిర్దేశించిన లక్ష్యాలను అందుకునేందుకు పూర్తి చర్యలు చేపట్టవలసినదిగా ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే ప్రతి కార్యదర్శి వారి వారి సచివాలయ పరిధిలో రోజు 20 నుంచి 30 మంది బకాయిదారులను గుర్తించి పన్నులు రాబట్టేందుకు తగిన చర్యలు తీసుకోవలసినగా సూచించారు. అలాగే ప్రతి రెవెన్యూ సిబ్బంది తర్వాతి రోజు రెవెన్యూ వసూళ్ల కొరకు ప్రణాళికను సిద్ధం చేసుకుని రెవెన్యూ వసూళ్లకు పూర్తిస్థాయిలో సమయం కేటాయించవలసినదిగా ఆదేశించారు. ఈ క్వార్టర్ సమయం పూర్తి అయ్యే సమయానికి 50 రెవెన్యూ వసూళ్ల శాతం పూర్తి కావాలని సూచించారు. రెవెన్యూ సిబ్బంది అందరూ ఎక్కువ బకాయి దారులను గుర్తించి రెవిన్యూ వసూళ్ల కు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే అడ్మిన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, రెవెన్యూ ఆఫీసర్ నిర్దేశించిన రోజు వారి లక్ష్యాలను అందుకోవాలని సూచించారు. కొత్త పన్నులు, అదనపు అంతస్తులు, ఖాళీ స్థలములకు పన్నులు గురించి పన్నులు విధించాలని రెవెన్యూ విభాగం అధికారులు, సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టిపిఆర్ఓ వాసు బాబు, రెవిన్యూ ఆఫీసర్లు సమద్, శ్రీనివాసులు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ



**బుచ్చి నవంబర్ 18 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మెప్మా ఆద్వర్యంలో నిర్వహించిన 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు,మహిళా సాధికారత సహకార సంస్థల యొక్క బలోపేతం అనే అంశం పై ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాళెం మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజామురళీ మాట్లాడుతు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డితో సహకారంతో ఈకార్యక్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళల పక్షపాతి అని వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్‌తోపాటు మున్సిఫల్ కమీషనర్ బాలకృష్ణ, డిసిఒ గురవప్ప, తిరిపాల్‌రెడ్డి, సుబాషిణి, సి ఓ నర్మద, మహేష్,టిఆర్ఎస్ అధ్యక్షులు ఆర్పీలు పాల్గోన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే.. తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యత

- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో ప్రజా విజ్ఞప్తులు స్వీకరించిన మంత్రి ఆనం



**నెల్లూరు, నవంబర్ 18, ప్రభాతవార్త -వైద్యం** ప్రజా విజ్ఞప్తులను స్వీకరించి, ప్రజల సమస్యలను పరిష్కరించడం తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యత, బాధ్యతగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. మంగళవారం ఉదయం నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వారంత ప్రజా అభ్యర్థలన స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిద ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన వినతిపత్రాలను మంత్రి స్వయంగా స్వీకరించి, వారికి సంబంధించిన సమస్యలను శ్రద్ధగా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాట్లాడిన మంత్రి ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత బాధ్యతాయుతమైన పాలన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజా అభ్యర్థనల పరిష్కార పద్దతి మా పరిపాలనకు మూలస్తంభమని, ప్రతి వినతిని అధికారులు అత్యంత గౌరవంగా, బాధ్యతగా తీసుకుని పరిష్కరించేలా ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు నిజమైన లబ్దిదారులకు ఆలస్యం లేకుండా చేరేలా కృషి చేస్తున్నట్లుతెలిపారు. ప్రజలు వ్యక్తపరిచిన ప్రతి సమస్యకు న్యాయం జరిగే వరకు తగిన చర్యలు తీసుకుంటామని కూడా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఈ సందర్భంగా చెప్పారు.

# సీఎం రిలీఫ్ పండ్ చెక్కుల పంపిణీ 39మంది రూ.26.73లక్షల



**కందుకూరు, నవంబరు 18 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదల పాలిట వరమని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం టిడిపి కార్యాలయంలో 25వ విడత రూ.26.73లక్షల విలువైన చెక్కులను 39 మందికి ఎమ్మెల్యే చేతులమీదుగా అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో పేదల ఆరోగ్యపరిరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తుందని, గుడ్లూరు మండలంలో 2 లబ్ధిదారులకు రూ.1.55లక్షలు,కందుకూరు రూరల్ లో 12 మంది లబ్ధిదారులకు 6.92 లక్షలు, కందుకూరు పట్టణంలో 23 మంది కి రూ.17.51లక్ష, లింగసముద్రం మండలంలో ఒకరికి 42వేలు, వలేటివారిపాలెం మండలంలో ఒకరికి 31వేయి అందచేశారు.ఇందుకు చంద్రబాబు నాయుడు మరియు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు పలువురు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ, మండల తెదేపా అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, బి. కృష్ణారెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు, చదలవాడ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుప్పలు కుప్పలుగా ల్యాండ్ సెక్షన్లో ఫైల్లు

- కలెక్టర్ కార్యాలయం సెక్షన్లు ఆకస్మిక తనిఖీ చేసిన జేసీ ఎం వెంకటేశ్వర్లు
- డైనింగ్ హాల్లో అటకలపై కుప్పలుగా ఫైలు తక్షణ చర్యలకు ఆదేశాలు - మరోసారి తెరపైకి కేర్ టేకర్ నిర్లక్ష్యం వైఖరి







**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 18, ప్రభాతవార్త** కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జాయింట్ కలెక్టర్ ఎం వెంకటేశ్వర్లు సెక్షన్లలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు అక్కడ కుప్పలు కుప్పలుగా పడి ఉన్న ఫైళ్లను చూసి అసహనం వ్యక్తం చేశారు. మొదటగా ల్యాండ్ సెక్షన్ వెళ్ళిన జాయింట్ కలెక్టర్ ఆ సెక్షన్ తాసిల్దార్‌ని పిలిచి అక్కడ చల్లచెదురుగా పడిన ఫైళ్ల గురించి అడిగారు. అనంతరం ల్యాండ్ సెక్షన్లో కుర్చీలు ఖాళీగా ఉండడం చూసి తాసిల్దార్‌ని అడిగారు. అనంతరం ఏ సెక్షన్ వైపు వెళ్లిన జేసి అక్కడ సెక్షన్ వారిగా ఏ,బి,సి,డి సెక్షన్లలో సిబ్బంది తో, సెక్షన్ల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం డైనింగ్ హాల్ అటుకుల మీద ఫైల్లు కుప్పలు కుప్పలుగా ఉండడం దాని వెంటనే తొలగించే ప్రక్రియ చేయాలని ,జాయింట్ కలెక్టర్ ఆ సంబంధిత అధికారికి సూచనలు చేశారు. కార్యాలయంలో మొత్తం మార్పులు చేర్పులు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, జెసి తెలిపారు. జాయింట్ కలెక్టర్‌తో పాటు డిఆర్ఓ ఎన్ విజయకుమార్ ఉన్నారు.



## గెదేను ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

**సీతారామపురం నవంబర్ 18 ప్రభాతవార్త :** సీతారామపురం గ్రామ సమీపాన గల జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ గేదె మృతి చెందింది. అలాగే జాతీయ రహదారిపైన ఉన్న మరో గేదెను సింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పాణం సుధీర్ ఢీకొని గాయాలపాలైయ్యాడు. బాధితుడ్ని వైద్యం కోసం సీతారామపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అక్కడ ప్రదమ చికిత్స ముగించుకొని మెరుగైన వైద్యం కోసం బంధువులు ఉదయగిరికి ప్రవేటు వాహనంలో తరలించారు.



## టీడీపీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**దగదర్తి, నవంబర్ 18, ప్రభాతవార్త :** దగదర్తి మండలంలో టీడీపీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి. ప్రాంతంలోని పార్టీ కార్య కర్తలు, నాయకులను ఎమ్మెల్యే వక్తిగతంగా కలుసుకొని వారి కుటుంబ సభ్యుల పరిస్థితులను తెలుసుకున్నారు. దగదర్తి మండలం ఐతంపాడు కొత్తూరులో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన అలవల రత్నమ్మ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ కష్ట సమయంలో పార్టీ తరుపున అన్ని విధాలా అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. అదే విధంగా దగదర్తి మండలం మనుబోలుపాడుకు వెళ్ళిన ఎమ్మెల్యే, ఇటీవల మృతి చెందిన టీడీపీ నాయకుడు దగుమాటి నాగరాజురెడ్డి తల్లి దగుమాటి హజరత్తమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. బాధలో ఉన్న కుటుంబ సభ్యులను సాంత్వనపరిచారు. తరువాత కామినేనివారిపాలెంను సందర్శించిన ఎమ్మెల్యే కృష్ణారెడ్డి, టీడీపీ నాయకుడు వంకదారి రత్నం తమ్ముడు వంకదారి వేణు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని దర్శించి సానుభూతి ప్రకటించారు. టీడీపీ కార్యకర్తల కుటుంబాలు ఎప్పుడైనా కష్టాల్లో ఉన్నా వారి పక్కనే ఉంటామని ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో దగదర్తి మండలం టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నేడు ఎమ్మెల్యే మండలంలో పర్యటించనున్నారు

**కలిగిరి, నవంబర్ 18, ప్రభాతవార్త;** ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ బుధవారం కలిగిరి మండలంలోని వివిధకార్యక్రమాలలో పాల్గొంటారని టిడిపి కార్యాలయం ఒ ప్రకటనలో తెలిపారు. ఒ ప్రకటనలో తెలిపారు. కలిగిరి మండలం వెలగపాడు రైతు భరోసా కేంద్రముల్లో అన్నదాత సుఖీభవ 2,పియం కిసాన్ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. అదేవిధంగా వెలగపాడు పంచాయి తీలోని కొత్తూరు గ్రామంలో ఆర్అండ్‌బి రోడ్డు ప్రారంభోత్సవంలో పాల్గొం టారన్నారు. ఈ కార్యక్రమానికి రైతుసోదరులు, ప్రజలు పాల్గొనాలన్నారు.



## విద్యార్థులకు రక్త నమూనా పరీక్షలు

**కలిగిరినవంబర్18, ప్రభాతవార్త;** కొండాపురం మండలం నేకూనాంపేట హైస్కూల్ ఆవరణంలో పాఠ శాలల విద్యార్థులకు మంగళవారం రక్తనమూనా పరీక్షలు నిర్వహించారు. లైఫ్ లైన్‌పౌండేషన్ , ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలోకన్వీనర్ తాటి కొండ అనూషా ఆధ్వర్యంలో 6నుండి 10వ తరగతి చదివే విద్యార్థులకు రక్త నమూనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేసించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రమణ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తన రక్త వర్ణంతెలుసుకొని ఉండడం కనీస బాధ్యత అన్నారు. రక్త గ్రూపులను తెలుసుకొని ఉండడమే కాకుండా ఆపదలో ఉన్న వారికి ఏ బ్లడ్ గ్రూపుఅసరమో తెలుసుకొని వెంటనే రక్త దానం చేయడం వల్లఆ ప్రాణాన్ని కాపాడిన వారి మౌతామన్నారు. తద్వారా ఓ కుటుంబాన్ని రక్షించిన వారిమౌతామన్నారు. తాటికొండ అనూషా మాట్లాడుతూ రక్త నిర్దారణ చేసుకోవడం వల్ల ఆపదలో ఉనవారికి రక్త దానాన్ని చేసి వారిని కాపాడిన వారమౌతామన్నారు. ఈ కార్యక్రమంలో 100మంది విద్యార్థులకు రక్త నమూనా పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయిపేట క్లస్టర్ హెచ్‌యం ఐరాంమోహన్‌రావు, కొండాపురం క్లస్టర్ వి. రాధాక్రిష్ణ, రెడ్‌క్రాస్ ప్రతినిధులు పద్మ, వెంకటేష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## జనగణనలో కులగణన చేపట్టాలి

**కావలి, నవంబర్ 18, ప్రభాతవార్త:** సామాజిక న్యాయం ఆత్మగౌరవం దళిత గిరిజన మైనార్టీలపై దాడులను ఖండిస్తూ జనగణనలో కులగణన చేపట్టాలని భారత కమ్యూనిస్టుపార్టీ( సిపిఐ) దేశ వ్యాప్త నిరసనలో భాగంగా స్థానిక ఆర్డిఓ కార్యాలయం ఎదుట సిపిఐ కావలి నియోజకవర్గ సమితి ఆధ్వ ర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు దామ అంకయ్య మాట్లాడారు కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన తదుపరి 11 సంవత్సరాల కాలంలో దళిత గిరిజన మైనార్టీ వర్గాలపై దాడులు మితిమీరి పోతున్నాయని తెలియజేశారు. దేశంలో మతోన్మాద పాలన సాగుతుంది అణిచివేత అంటరానితనం కుల మత వివక్షత హింస పెట్రేగిపోతున్నాయరు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో 2023 నివేదిక ప్రకారం షెడ్యూల్ కులాల ఎస్సీ వారిపై జరిగిన నేరాలకు 57,789 కేసులు బి షెడ్యూల్ తెగల పై జరిగిన నేరాలకు 12,960 కేసులు నమోదవుగా మహిళలపై 4.48 లక్షల కేసులు నేరాలు నమోదవడం విచారకరమని ఈ ఘోరాలు ప్రతి ఏటా పెరగడం ఆందోళనకరమని తెలియజేశారు. ఇటీవల భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయ్ మీద సనాతన వాది దాడికి పాల్పడిన ఘటన ఒక మచ్చుతునక మాత్రమేనన్నారు. నరేంద్ర మోడీ పాలనలో ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు రక్షణ ప్రశ్నార్థకమైందని అణగారిన వర్గాల హక్కులు హరించబడుతున్నాయన్నారు. మన రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలు ఉన్నాయి గత స్థానిక సంస్థలలో బీసీలు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేల సంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులను బీసీలు కోల్పోయారన్నారు. తెలంగాణలో ప్రభుత్వ జనాభా లెక్కలసందర్భంగా కులగణన చేపట్టి అందుకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు స్థానిక సం స్థలలో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లు ఆమోదించడం జరిగింద న్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా జనగణనలో కులగణ ను చేపట్టి కులాల ప్రాతిపదికన బీసీలకు స్థానిక సంస్థలలో సీట్లుకేటాయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇంకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా ప్రభుత్వాలుగా ప్రజల సంక్షేమం మేరకు పాలన కొనసాగించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుల్బు. మల్లి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కోపర్తినాగరాజు, జిల్లా కార్యవర్గసభ్యులు ఎస్‌డి. సిరాజ్, షాన్వాజ్, జిల్లా సమితి సభ్యులు కొండలరావు, షాజహాన్, నియోజక వర్గ సహాయకార్యదర్శి పోతిపోగు బోస్, నరసింహ, ఏఐటీయూసీ నాయకులు రవి , కార్యకర్తలు పాల్గొన్నారు.



## కబడ్డీ గేమ్స్ కి ఎంపికైన కొత్త సత్రం విద్యార్థులు

**కావలి, నవంబర్ 18, ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా స్కూల్ గేమ్స్ కబడ్డీ అండర్ 14 బాలికల సెలక్షన్లో కావలి రూరల్ మండలం, కొత్త సత్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పి.పవిత్ర పి.సరిత రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు కబడి విభాగంలో సెలెక్ట్ అవటం జరిగిందని పాఠశాల పీడీ మురళి మంగళవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు నవంబర్ 22వ తేదీ నుండి 24వ తేదీ వరకు జరుగు రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ కబడ్డీ పోటీలలో మచిలీపట్నంలో రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు కే. శ్రీనివాసరావు, పిడి మురళి, ఉపాధ్యాయులు బృందం గ్రామ పెద్దలు అభినందించడం జరిగింది.



## నేడు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నగదు జమ

**సైదాపురం, నవంబర్ 18, ప్రభాతవార్త ;** సైదాపురం మండలంలోని రైతులకు రెండో విడత అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ సంబంధించి 3కోట్ల 73 లక్షల 24 వేల రూపాయలు బుధవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ఖాతాల్లో నగదు జమ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయాధికారి హైమావతి తెలిపారు. మండల పరిధిలోని చాగణం, చాగణం రాజుపాలెం గ్రామాల్లోని రైతు సేవ కేంద్రం పరిధిలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నదాత సుఖీభవకు సంబంధించి రెండో విడతగా 5682 మంది రైతులకు గాను 2కోట్ల 84 లక్షల 10 వేల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ అవుతుందని తెలిపారు. అలాగే పీఎం కిసాన్‌కు సంబంధించి 4457 మంది రైతులకు గాను 89లక్షల 14వేల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని ఆమె అన్నారు.



## వి.ఎస్.యు క్రీడా పోటీలలో బహుమతులు ప్రధానం

**కావలి, నవంబర్ 18, ప్రభాతవార్త:** విక్రమ సింహపురి యూనివర్సిటీ పురుషుల క్రీడా పోటీలు జవహర్ భారతి కళాశాల నందు అట్టహాసంగా ప్రారంభమై హోరా హోరీగా సాగిన పోటీలలో విజేతలకు మంగళవారం బహుమతులను అందజేయడం జరిగింది. పోటీలకు సంబంధించిన ఫలితాలు బాస్కె ట్బాల్ విన్నర్స్ కావలి జవహర్ భారతి, రన్నర్స్ నెల్లూరు వి.ఎస్.యు కళాశాల, టెన్నిస్ సింగిల్స్ జవహర్ భారతి విన్నర్స్, కావలి, వి.ఎస్.యు కళాశాల రన్నర్స్ ,టెన్నిస్ డబుల్స్ జవహర్ భారతి విన్నర్స్, కావలి ఎమ్మెస్సార్ రన్నర్స్, షటిల్ బ్యాడ్మింటన్ సింగిల్స్ విన్నర్స్ జెవి రన్నర్స్, నెల్లూరు కృష్ణచైతన్య, షటిల్ బ్యాడ్మింటన్ డబుల్ విన్నర్స్ జవహర్ భారతి, రన్నర్స్ కృష్ణ చైతన్య, ఫుట్బాల్ విన్నర్స్ కృష్ణ చైతన్య, రన్నర్స్ జవహర్ భారతి, వాలీబాల్ విన్నర్స్ నెల్లూరు జెన్ ఎక్స్ రన్నర్స్ గా విజయం సాధించడం జరిగింది. ఈ టోర్నమెంట్లో కావలి జవహర్ భారతి కళాశాల 60 పాయింట్లు సాధించి ముందంజలో నిలిచింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సుబ్రహ్మణ్యం నాయుడు, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డాక్టర్ వెంకట్రాయులు, అబ్జర్వర్ రవీంద్రబాబు, పులివర్తి భాస్కర రావు, మణికంఠ, బ్రహ్మయ్య, శ్రీను, తిరుపాలు, శివయ్య ,హామ్ రాజ్ ఫిజికల్ డైరెక్టర్లు అందరూ కలిసి ఈ టోర్నమెంటును నిర్వహించారని జవహర్ భారతి కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.



## సివికె కళాశాలలో నషా ముక్త..భారత్ అభియాన్

**రాపూరు, నవంబరు18ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులోని సివికె ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నషా ముక్తా భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో బాగంగా అధ్యాపకులు, ఆధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులచే నషా ముక్తా భారత్ ఆభియాన్ ప్రతిజ్ఞ నిర్వహించారు. కళాశాల ప్రిన్స్‌పాల్ బి.క్రిష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు క్రమశిక్షణ కలిగి డ్రగ్స్ రహిత సమాజం నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ అధికారి జి. సాయి కిరణ్, అధ్యాపకులు పర్వీన్, సుకుమార్, సరిత, గౌస్, సుధాకర్, పెంచలయ్య, మీనాకుమారి, ప్రవీణ్, కృష్ణ, రమాదేవి, కవిత, సుధావలి, వెంకట రత్నం, పెద్ద ఎత్తున విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## లక్ష్మీరమణ గోవిందా ! లక్ష్మీ నృరసింహ గోవింద !!

**కలువాయి నవంబర్ 18 ప్రభాతవార్త :** లక్ష్మీరమణ గోవిందా.... లక్ష్మీ నృరసింహ గోవింద అన్న నామస్మరణ మారుమ్రోగుతు శ్రీ చెంచులక్ష్మీ ఆదిలక్ష్మీ సమేత లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం ను వేదపండితులు పాంచరా త్రగమ ప్రకారం కనుల విందుగా నిర్వహించారు. మండల కేంద్రమైన కలువాయిలో వెలసియున్న శ్రీ ఆదిలక్ష్మీ, చెంచులక్ష్మీ సమేత లక్ష్మీనరసిం హస్వామి దేవస్థానం నందు మంగళవారం స్వామి వారి నక్షత్రం స్వాతి నక్షత్రం పురస్కరించుకొని ఉదయం స్వామి వారికి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా ఆలయ పీఠాదిపతులు నరసయ్యస్వామి, ఆద్వర్యంలో మంగళవాయిద్యాలు, ముత్యాల తలంబ్రాలు, వేద మంత్రచ్ఛోరణ నడుమ స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని భక్తులకు వివరిస్తు ఆలయ అర్చకులు భాను ,అజయ్‌స్వామి, మల్లిఖార్జునస్వాములు, వేడుకగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విశ్వేఖ్ సేన ఆరాదన, పుణ్యాహవచనం, రక్షా బంధనం వరపూజ, మాంగల్యపూజ, మాంగల్యాపూజ, మాంగల్యదారణ, అక్షతా అరోపణం, తోపాటు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. లోకక్షేమం కోసం, గ్రామ సుభిక్షం కోసం స్వామి వారి సేవలో కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ వ్యవస్థాపకులు నరసయ్యస్వామి విజయ మ్మ దంపతులు తెలిపారు. కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులందరికి వేద ఆశీర్వచనం తీర్ధ ప్రసాద, అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. అదేవిధంగా సాయింత్రం కార్తీక మాస స్వాతి నక్షత్రం పురస్కరి ంచుకొని స్వామి వారి సన్నిధి నందు దీపోత్సవం, విశేష అలంకరణ, పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో కలువాయి జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి, ఉభయకర్తలు, స్వామి వారి సేవకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదు సమస్యలపట్ల తక్షణమే స్పందించాలి

**మనుబోలు నవంబర్ 18 ప్రభాతవార్త :** మండల తహసిల్దారు కార్యాలయంలో మండలంలోని వీఆర్ఒలకు ,సర్వేయర్లకు వారి విధుల పట్ల తగు సూచనలు తెలిసిన తహసిల్దారు రమాదేవి మాట్లాడుతు మండలంలోని రెవిన్యూ సమస్యల విషయంలో నిర్లక్ష్యం వహించ కూడదని వచ్చిన అర్జీలు నిర్ణీత వ్యవధిలో పరిష్కరించాలని రీ సర్వేలో గతంలో జరిగిన తప్పులు పునరావృత్తం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబందిత అధికారులకు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహసిల్దారు ప్రదీప్, మండల విఆర్ఒ నాగార్జునరెడ్డి, గ్రామ విఆర్ఒలు సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.



## తప్పుడు ప్రచారం చేస్తే పరువునష్టం దావా వేస్తా -ఎమ్మెల్యే

**కందుకూరు నవంబరు 18 ప్రభాతవార్త :** అబద్దాలు ప్రచారం చేస్తే, పరువు నష్టం దావా వేస్తానని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు విపక్షనేతలకు హెచ్చరించారు. మంగళవారం ఆయన కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో తాను నిబందనలకు విరుద్దంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నానని పలువురు తప్పుడు ప్రచారం చేయడాన్ని నిశితంగా ఖండించారు. గత 25ఏళ్లగా హైదరాబాద్ మెట్రో డెవలప్మెంట్ అథారిటీ అధికారుల అనుమతులు, నిబందనల మేరకు అవినీతి, అక్రమాలకు తావు లేకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నట్లు వివరించారు. అందుకు సంబంధించిన పత్రాలను కూడా మీడియా సమావేశంలో ఎమ్మెల్యేప్రదర్శించారు. కాబట్టే రైతు కుటుంబంలో జన్మించిన తాను ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నానని వివరించారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తే పరువు నష్టం దావా వేస్తానని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఘాటుగా హెచ్చరించారు. అయితే ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేసినట్లు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోపణ చేసే ముందు వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. ఏదో విధంగా తనకు చెడ్డ పేరు తీసుకురావాలన్న నీచమైన ఆలోచనలు చేస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. కందుకూరు అభివృద్ధిలో ఎవరైనా పాలు పంచుకో వచ్చన్నారు. పరిపాలనాదక్షుడైనా ముఖ్యమంత్రి చంద్రబాబు పరి పాలనా దక్షతతో లక్షల కోట్లు పెట్టుబడులు విదేశాల పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం హర్షం చదగ్గ పరిణామమని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యమంత్రి హామీ మేరకు బుధవారం కందుకూరు సీటీఆర్ఐ ప్రాంగణంలో అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల ఖాతాలకు నగదు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మసీదుల్లో పనిచేసే ఇమామ్, మోజన్‌లకు గౌరవ వేతనంకుగానూ రూ. 90 కోట్లను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సా రెడ్డి కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు చదలవాడ కొండయ్య మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## ఈదూరు గ్రామ అభివృద్ధి - ఏకతాటిపైనబాబునాయుడు

**తోటపల్లి గూడూరు, నవంబర్ 18, ప్రభాతవార్త :** మండలంలోని ఈదూరు గ్రామ అభివృద్దే తమ లక్ష్యమని, రాజకీయాలు పక్కన పెట్టి గ్రామ ప్రగతి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలనే అభిప్రాయాన్ని కోదూరు నీటి సంఘం అధ్యక్షులు రాపర్ల మల్లికార్జున ప్రసాద్ చౌదరి (బాబు నాయుడు) వ్యక్తం చేశారు. గత టిడిపి ప్రభుత్వంలో స్థానిక శాసనసభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రత్యేక సహకారంతో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు ఆయన పేర్కొన్నారు. స్కూల్స్ అభివృద్ధి, పశువుల వైద్యశాల, త్రాగునీటి సదుపాయం, గ్రంథాలయం, హరిజనవాడ అభివృద్ధి, కొంత మేర సీసీ రోడ్ల నిర్మాణం వంటి పనులు గ్రామ ప్రజలకు మంచి ఉపయోగం చేకూర్చాయని తెలిపారు. కొత్తగా ప్రభుత్వం ఏర్పడిన తరువాత కూడా కేవలం 16 నెలల్లోనే ఈదూరు మండపం లింక్ రోడ్డుకు శంకుస్థాపన, సోలార్ లైట్ల ఏర్పాటు, సచివాలయ ప్రారంభోత్సవం గ్రామంలోని ఆటో కార్మికుల సంక్షేమ భరోసా కోసం కృషి, 24 గంటల విద్యుత్ సరఫరా వంటి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని, ఇప్పటివరకు సుమారు నాలుగు కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులు అమలు చేసినట్టు వివరించారు. గ్రామ భవిష్యత్తు కోసం పార్టీ భేదాలు పక్కనపెట్టి అందరూ కలిసి పనిచేయడం వల్లే ఈ అభివృద్ధి సాధ్యమైందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం యువ నేతలు అనిల్ చౌదరి, వట్టిగుంట రమణయ్య నాయుడు, రవినాయుడు. శ్రీనివాసులు రెడ్డి, సుదీర్ తదితరులు కూడా గ్రామ అభివృద్ధికి శాసనసభ్యుడు సోమిరెడ్డి అందిస్తున్న సహకారాన్ని ప్రశంసిస్తూ, రాబోయే రోజుల్లో ఈదూరును మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు తమదైన పాత్ర పోషిస్తామని తెలిపారు. గ్రామ ప్రగతి రాజకీయాలకు అతీతం. అభివృద్ధి కోసం ఎప్పుడూ ముందుంటాం” అని నాయకులు ఏక స్వరంతో వెల్లడించారు.



## గ్రామాలలో పడకేసిన పారిశుధ్యం

**బిట్రగుంట నవంబర్ 18 ప్రభాతవార్త:** బోగోలు మండలం లోని గ్రామాల్లో పారిశుద్యం పైన పాలకులు, అధికారులు దృష్టి పెట్టకపోవడంతో అంటువ్యాధులకు కేంద్రాలుగా మారినాయి. దీనికి తోడు గ్రామాల్లో ఇంటింటి నుండి సేకరించిన తడిచెత్త, పొడిచేత్తను సంపద కేంద్రాలుకు తరలించకుండా ఎక్కడ పడితే అక్కడ దిబ్బలు దిబ్బలు గా విచ్చలవిడిగా పడేస్తున్నారు. ఈ దృశ్యాలు మేజర్ పంచాయతీ లైన బోగోలు, విశ్వనాధరావుపేట ల్లో దర్శనమిస్తాయి. ప్రస్తుత వర్షాకాల సీజన్ లో వీటి వల్ల చెత్త కుప్పలపైన దోమలు వృద్ధి చెంది మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ జ్వరాల ప్రభలుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపైన అధికారులు, పాలకులు ద్రుష్టి పెట్టాలని కోరుతున్నారు.

## 25 లోగా స్మార్ట్ రేషన్ కార్డు లు తీసుకోవాలి

**బిట్రగుంట నవంబర్ 18 ప్రభాతవార్త:** బోగోలు మండలం లో స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకోని వారు ఈ నెల 25 లోగా రేషన్ డీలర్ వద్ద కాని, సచివాలయ సిబ్బంది నుండి గాని పొందాలని మండల తహసీల్దార్ శ్రీనివాసులరెడ్డి తెలిపారు. మండలం లో రేషన్ కార్డులోని లబ్ధిదారులు ఈకెవైసి చేయించుకోవాలని లేని పక్షం లో ప్రభుత్వ పథకాలు ఆగిపోయే పరిస్థితి ఉంటుందన్నారు.

### పొలాలకు వెళ్ళే దారులను అడ్డగిస్తే కఠిన చర్యలు ఆత్మకూరు ఆర్‌డిఒ బి.పావనీ

**చేజర్ల నవంబర్ 18 ప్రభాతవార్త :** రైతులు వారి పొలాలకు వెల్లేందుకు మధ్యలో ఉండే పొలాలకు సంబందించిన రైతుల దారులను అడ్డగిస్తే కఠిన చర్యలు చేపడతామని ఆత్మకూరు ఆర్‌డిఓ బి పావనీ పేర్కున్నారు. మంగళవారం చేజర్ల మండలం, తిరుపతి నాయుడు పల్లి, గ్రామంలో రెండు ప్రాంతాలలో రైతులు తమ పొలాలకు వేళ్ళే దారులను అడ్డగిస్తున్నారని భాదితులు ఫిర్యాదు చేసి ఉండడంతో ఆప్రాంతాన్ని పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను రైతుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామానికి చెందిన ఒరుగంటి సుబమ్మ అనే మహిళ రైతు సర్వే నెంబర్ 599/1 లో రెండు ఎకరాల 11 సెంట్లు మెట్ట భూమి కలదు తమ పొలానికి వెళ్లే దారిని అదే గ్రామానికి చెందిన రామానాయుడు అడ్డగించడంతో గత 20 సంవత్సరాలుగా పొలాన్ని సాగు చేసుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. భీడు భూమిగా ఉంచాల్సి వచ్చిందని ఆర్‌డిఒకి నివేదించారు. మరొక గిరిజన రైతులు తమ పొలాలకు వేళ్లేందుకు కూడా రైతులు దారులు అడ్డగిస్తున్నారని ఆమె దృష్టికి తీసుకొని వచ్చారు. ఆర్‌డిఒ స్పందిస్తు ఇకపై ఇలాంటి సమస్యలు పునావృత్తం కాకుండా ఇలా ఎవరైనా దారులను అడ్డగిస్తే కఠన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఆర్‌డిఒతోపాటు తహసిల్దారు సోమ్లానాయక్, ఆర్ఐ సతీష్ రెవిన్యూ సిబ్బంది ఉన్నారు. చేపల చెరువలుకు అనుమతులు లేకపోతే చర్యలు రైతులు చేపల చెరువుల సాగు చేసుకునేందుకు ప్రభుత్వ అనుమతులు పొందాలని అలా అనుమతులు లేకుండా సాగు చేపడితే తక్షణమే నిరోదించాలని మండల రెవిన్యూ అధికారులకు ,ఫిషరీస్ అధికారులను హెచ్చరించారు. మండలంలోని కోటి తీర్దంలో తమ పొలాలకు మద్యలో కొందరు రైతులు ప్రభుత్వ అనుమతులు లేకుండా చేపల చెరువులను సాగు చేస్తున్నారని దాని ఫలితంగా తమ పంటలు సాగు చేసుకునేందుకు ఇబ్బందిగా వుందని అర్‌డిఒ దృష్టికి తీసుకొని వచ్చారు. ఆర్‌డిఒ చేపల చెరువుల పొలాలను పరిశీలించి చేపల చెరువులను తొలగించాలని ఆదేశించారు. అంతకు ముందు ఆదూరుపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములను పరిశీలించారు.



## పల్లెలను పరిశుభ్రంగా ఉంచుదాం ఎంపిపి వ్రజమ్మ

**మనుబోలు నవంబర్ 18 ప్రభాతవార్త :** పల్లెలను పరిశుభ్రంగా ఉంచుదామని ఎంపిపి వజ్రమ్మ పిలుపునిచ్చారు. స్థానిక ఎంపిడిఒ కార్యాల యం లో మంగళవారం థీమ్5 క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్‌పై శిక్షణ ఇచ్చారు. గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు పల్లెలు పచ్చదనంగా ఉండాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. అనంతరం ఎంపిడిఒ జలజాక్షి మాట్లాడుతు ఇందులో భాగంగా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అబ్జర్వర్ ప్రసాద్, డిప్యూటి ఎంపిడిఒ శ్రీనివాసరావు, ఎంఆర్‌సి రామకృష్ణ, పంచాయితీ కార్యదర్శులు సర్పంచులు పాల్గొన్నారు.




## విద్యార్థులు సృజనాత్మకతను అభివృద్ధి పరచాలి

**విడవలూరు, నవంబర్ 18 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఉన్న గ్రంథాలయం వారోత్సవాలు భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన చిత్ర లేఖనం క్విజ్, పలురకాల పోటీలను లైబ్రేరియన్ నిరూప ఆధ్వర్యంలో నిర్వహించారు. జడ్పీ హై స్కూల్, ప్రైవేట్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు సృజనాత్మకతను అభివృద్ధి పరచాలని ఉద్దేశంతో క్రీడలు నిర్వహించడం జరిగింది. జరుగుతున్న వారోత్సవాలకు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రంథాలయానికి సకాలంలో పంపి బంగారు భవిష్యత్తును అందించాలని కోరారు.



## రైలు నుండి జారిపడి వ్యక్తి మృతి

**నెల్లూరు క్రైం, నవంబర్ 18, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు రైలు నుండి జారి, పెన్నా నదిలో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం నెల్లూరు పడుగుపాడు రైల్వేస్టేషన్ల నడుమ పెన్నా వంతెన కింద చోటు చేసుకుంది. మృతునికి 45 - 50 ఏళ్ళ మధ్య వయసు ఉంటుందని, తెలుపు రంగు గల హాఫ్ హాండ్స్ షర్ట్, పచ్చ రంగు నిక్కరు ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న రైల్వే ఎస్సై హరిచందన మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.



## నారుమడుల విత్తనల శుద్ధి పాటించాలి ఏవో శ్రీలక్ష్మీ

**విడవలూరు, నవంబర్ 18 ప్రభాతవార్త :** మండలంలోని ముదివర్తి గ్రామంలో పొలంపిస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ శ్రీ లక్ష్మీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఖరీఫ్ సీజన్లో పంట నమోదు చేసిన వారి వివరాల జాబితాను ప్రదర్శించి రైతులందరూ సరిచూసుకొని తప్పిదాలు ఉంటే గ్రీవెన్స్‌లో సంబంధిత విఏఏ లకు అందజేయాలని కోరారు. నారు పోసుకునే రైతులందరూ తప్పనిసరిగా విత్తన శుద్ధి పాటించాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ కి సంబంధించి రెండో విడత నగదు రేపు రైతుల అకౌంట్లో జమ కావడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ వెన్నెల, సాయి లక్ష్మీ, సొసైటీ చైర్మన్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.




## రైలు ఢీకొని ఇంజనీరింగ్ విద్యార్థిని మృతి

**కావలి, నవంబర్ 18, ప్రభాతవార్త :** రైలు ఢీకొని పూండ్ల అవిలాష్ రూన్ (19) ఇంజినీరింగ్ విద్యార్థిని మృతి చెందిన సంఘటన కావలి పట్టణంలో జరిగింది. కొండాపురం, మండలం సాయి పేట గ్రామానికి చెందిన పూండ్ల సురేష్, అనిత దంపతుల కుమార్తె పూండ్ల అవిలాష్ రూన్ రైలు ఢీకొని మంగళవారం అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. జిఆర్పి పోలీసుల, కుటుంబ సభ్యుల సమాచారం మేరకు అవిలాష్ రూన్ అనే విద్యార్థిని పట్టణంలోని విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో తృతీయ సంవత్సరం కళాశాల హాస్టల్ లో ఉంటూ చదువుతుందని తెలియజేశారు. ఇటీవల అనారోగ్య కారణంగా స్వగ్రామం నుంచి కళాశాలకు వచ్చి వెళుతుండదని తెలియజేశారు. మంగళవారం యధావిధిగా వారి గ్రామం నుంచి కళాశాలకు రావడం జరిగిందని తెలియజేశారు. నేడు పరీక్షలు ఉన్నందున రికార్డ్స్ కొరకు రైల్వే ట్రాక్ దాటుకొని వెళుతున్న క్రమంలో కాన్పూర్ నుండి బెంగళూరుకు వెళుతున్న సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందడం దిగిందని తెలియజేశారు. మృతదేహం వద్ద లభించిన ఆధారాలను బట్టి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడం జరిగింది. మృత దేహాన్ని పంచనామా నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించడం జరిగింది. రైల్వే ఎస్ఐ కె. వెంకట్రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## సీపీఆర్‌పై అవగాహన తప్పనిసరి

**ఇందుకూరుపేట, నవంబర్ 18, ప్రభాతవార్త :** నెల్లూరు ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలోని పల్లిపాడు గ్రామంలో గల గాంధీ ఆశ్రమంలో కృష్ణ చైతన్య కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు సీపీఆర్‌పై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు డిజాస్టర్ కోఆర్డినేటర్ దాసరి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ కార్డియాక్ అరెస్టు ఎదుర్కొన్న వారిని సకాలంలో కాపాడేందుకు కార్డియోపల్మనరీ రీసటేషన్ అనేది ఉపయోగపడుతుందని కార్డియాక్ అరెస్ట్ ఏర్పడి ఊపిరి పీల్చటంలో ఇబ్బందులు పడుతున్న వ్యక్తులను తిరిగి పునరుద్ధరించడానికి లైఫ్ సేవింగ్ టెక్నిక్ అని తెలిపారు. అనంతరం డిస్టిక్ కోఆర్డినేటర్ సుందర్‌రాజు విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణ చైతన్య కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీహరి, కళాశాల సిబ్బంది అర్చన, రెడ్ క్రాస్ సిబ్బంది, డాక్టర్ పురందర్ తదితరులు పాల్గొన్నారు.



## బుచ్చిలో జోరు వర్షం ..జలమయమైన రోడ్లు



**బుచ్చి నవంబర్ 18 ప్రభాతవార్త :** అల్పపీడన ప్రభావంతో జిల్లాలో మంగళవారం ఉదయం నుండి వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి.బుచ్చి టౌన్‌లో చెన్నూరు రోడ్డు పూర్తి స్థాయిలో జలమయమైంది. ఇరుకు సందులలో నీళ్ళు పెద్దఎత్తున నిలిచి పోయాయి. వాహనదారులు,పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జగనన్న కాలనీలలో రోడ్లన్ని జలమయం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అల్పపీడన ప్రభావంతో మూడు రోజులు వర్షం ఉందని ప్రచార మాధ్యమాలలో వస్తుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## సామాజికన్యాయం,సమానత్వం,ఆత్మ గౌరవం కోసం పోరాటం సీపీఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి

### - సిపిఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 18, ప్రభాతవార్త :** దేశంలో సామాజిక న్యాయం, సమానత్వ సాధన, ఆత్మ గౌరవం కోసం దేశ వ్యాపిత ఆందోళనలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి పిలుపులో భాగంగా సిపిఐ నెల్లూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కార్యదర్శి అరిగెల సాయి మాట్లాడుతూ జోరు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఈరోజు అత్యధిక సంఖ్యలో మహిళలు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్యంగా హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల, మైనార్టీలపై చేస్తున్న దాడులకు తమ నిరసనను తెలియజేయడానికి రావడం జరిగిందని నిజంగా ఈరోజు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికీ కూడా భారత కమ్యూనిస్టు పార్టీ నెల్లూరు జిల్లా సమితి దర్శన ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. కేంద్రంలో నరేంద్రమోడీ అధికారంలోకి చేపట్టిన గత 11 ఏళ్ల కాలంలో దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాడులు మితిమీరిపోతున్నాయని, దేశంలో మతోన్మాద పాలన సాగుతోంది. అణిచివేత, అంటరానితనం, కుల, మత వివక్షత, హింస పేట్రేగిపోతున్నాయన్నారు. ఆర్ఎస్ఎస్, సంఘపరివార్ కనుసన్నలలో భారత రాజ్యాంగ, లౌకిక, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తున్నారు. రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు సామాజికన్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వానికి పాతర వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు ఖిసామాజిక న్యాయం సమానత్వం ఆత్మ గౌరవం కోసం, జనగణనలో కులగణన చేపట్టాలని కోరుతూ భారత కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో మరిన్ని ప్రజా ఉద్యమాలకు సిద్ధపడుతున్నామని తెలియజేశారు. అనంతరం డిఆర్ఓ ఎన్ విజయ్ కుమార్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నంది పోగు రమణయ్య, కార్యవర్గ సభ్యులు పి మాలకొండయ్య ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ మున్నా, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కే మస్తాన్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి జిలాని ఖాన్ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ కె వినోదమ్మ, నెల్లూరు రూరల్ మండలం సిపిఐ సహాయ కార్యదర్శి ఆదినారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు లీలామోహన్ మహిళా సంఘం నగర కార్యదర్శి సోఫియా, తదితరులు పాల్గున్నారు.

## మాదక ద్రవ్యాల నిషేదము పై అవగాహన సదస్సు

### - విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించిన - జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 18, ప్రభాతవార్త :** సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వశాఖ, న్యూ ఢిల్లీ ఆదేశాల మేరకు నషా ముక్త్ భారత్ అభియాన్ 5 సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భముగా జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణములో మాదక ద్రవ్యాల నిషేదం పై అవగాహన సదస్సు విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకుల అధికారి ఏ మహమ్మద్ అయూబ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి జాయింట్ కలెక్టర్ ఎం వెంకటేశ్వర్లు ముఖ్య అతిధిగా పాల్గున్నారు. జిల్లా లోని అనేక విద్యాసంస్థలలో నషా ముక్త్ భారత్ అభియాన్ జిల్లా కమిటీ సభ్యులు ఆయునటువంటి ఆర్ఐఓ ఇంటర్ మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి ద్వారా సుమారుగా 5000 మంది విద్యార్థి విద్యార్థినులతో మత్తు పదార్ధాల నిషేదము పై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమములో అనేక మంది జిల్లా అధికారులు పోలీసు శాఖ, ఈగల టీం పాల్గొన్నారు. ఈ కార్యక్రమనికి విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకుల అధికారి ఏ మహమ్మద్ అయూబ్ అధ్యక్షత వహించారు.

## లెప్రసీ సర్వేకి సహకరించండి



**పొదలకూరు, నవంబర్ 18, ప్రభాతవార్త :** మహమ్మదాపురంలో లెప్రసీ కేసులు గుర్తించే కార్యక్రమ పర్యవేక్షణలో భాగంగా మరుపూరు ఎస్టీ కాలనీని వైద్యాధికారి డాక్టర్ వి. నరసింహారావు సందర్శించారు. కాలనీ గ్రామ ప్రజలతో మాట్లాడుతూ ఈ నెల 17వ తేది నుండి 30వ తేది వరకు లెప్రసీ వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం జరుగుతుందని వైద్యాధికారి తెలిపారు. మీ శరీరం మీద పాలిపోయిన, రాగి రంగు, ఉబ్బె త్తు స్పర్శ లేని మచ్చలు ఉన్న ఎడల ఎవ్వరు కూడా దాచి పెట్టుకోకుండా మా ఆరోగ్య సిబ్బందికి తెలియ జేయవలసిందిగా కోరారు. ఈ వ్యాధికి చికిత్స ఉచితంగా ఇవ్వబడునని, మొదటి దశలో గుర్తించినచో అంగవైకల్యం నుండి కాపాడగలమని, ఇతరులకు వ్యాపించకుండా అరికట్ట వచ్చునని తెలిపారు. ప్రతి ఇంటికి తమ సిబ్బంది సర్వేకు వచ్చినప్పుడు గృహస్తులు అందరూ శరీరం పైన పొడలు మచ్చలు ఉన్న ఎడల పరీ క్ష చేసుకోవడం వలనని కోరారు. సర్వే జరిగిన గృహములను దర్శించి గృహము నందు గల వారిని తమ ఆరోగ్య సిబ్బంది కార్యక్రమ యొక్క ఉద్దేశమును తెలుపుతూ వారికి చర్మ పరీక్షలు జరిగినవా లేదా అని అడిగి తెలుసుకుని, గృహం నందు మార్కింగ్ పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమం నందు టి.రవికుమార్ ఆరోగ్య విస్తరణాధికారి, ఆర్.రాధికా రాణి, ఏఎన్ఎం, ఐ.అన్నపూర్ణ ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

## దేగపూడి - దుగ్గుంట రాజుపాలెం వద్ద కూలిన కల్వర్టు



**పొదలకూరు, నవంబర్ 18, ప్రభాతవార్త:** రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో మండలంలోని దేగపూడిరాజు పాళెం వద్ద రహదారిపై ఉన్న కల్వర్టు కూలిపోయింది. దీని కారణంగా రహదారి పూర్తిగా చెదిరిపోగా, వాహన రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఇటీవల సామాజిక మధ్యమాలలో కథనాలు వచ్చిన ఆ సమస్యను పరిష్కరించలేదు. ఈ రహదారిలో నిత్యం వందల సంఖ్యలో వాహనాలలో ప్రయాణం సాగిస్తుంటారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరు తున్నారు.

## బుచ్చి 7 వవార్డులో కోటి సంతకాల సేకరణ



**బుచ్చి నవంబర్ 18 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలోని 7 వవార్డులో రచ్చబండ,కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలు 7 వవార్డు కౌన్సిలర్ షేక్.షకిలా బేగం, డాక్టర్ అల్లాబక్ష్, బాబు, మైనార్టీ నాయకురాలు ఇర్షాద్ నిర్వహించారు.ఈ సందర్భంగా షేక్ షకిలా బేగం మాట్లాడుతు మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోన్‌రెడ్డి ఆదేశాలతో, మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకు మార్‌రెడ్డి సూచనలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు తెలిపారు. కోటి సంతకాల కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. ప్రజలే నేరుగా వచ్చి జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమానికి తమ వంతు మద్దతు ఇస్తున్నారని సంతకాలు చేస్తున్నారని ఆమె తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి 17 నూతన మెడికల్ కళాశాలలు తీసుకొని వస్తే చంద్రబాబునాయుడు వాటిని ప్రవేటీ కరణ చేయాల నుకో వడం దారుణమని ప్రజలు దీనిని ముక్తకంఠంతో ఖండిస్తున్నారని అన్నారు.రాబోయే రోజులలో ఈ ఉద్య మాన్ని మరింత ఉధృతం చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో 7 వవార్డు వైసిపి నాయకులు, మైనార్టీనాయకులు పాల్గొన్నారు.

## గ్రంధాలయ వారోత్సవాలలో విద్యార్ధులకు చిత్రలేఖనం పోటీలు



**రాపూరు, నవంబరు18ప్రభాతవార్త :** జాతియ 58వ గ్రంధాలయ వారోత్సవాలలో బాగంగా మంగళవారం రాపూరులోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్ధులకు చిత్ర లేఖనం పోటీలు గ్రంథాలయాధికారి ఎ.అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రంధాలయాధికారి మాట్లాడుతూ ప్రతి విద్యార్ధి గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకోని మేధస్సు పెంపొందిచుకోవాలని కోరారు. చిత్రలేఖనం పోటీలలో గెలుపొందిన విద్యార్ధులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనీల్ కుమార్, తెలుగు ఉపాధ్యాయులు పెంచలయ్య, గ్రంధాలయ సహాయకుడు కె.వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## గ్రంధాలయంలో వ్యాసరచన, క్విజ్ పోటీలు



**నెల్లూరు, నవంబర్ 18, ప్రభాతవార్త- వైద్యం :** జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో మంగళవారం విద్యార్ధినీ, విద్యార్ధులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ చెస్ పోటీలు నిర్వహించుట జరిగింది. ఈ పోటీలను ఆర్ఎస్ఆర్ స్కూల్ హెడ్ మాస్టర్ సతీష్ కుమార్, సోషల్ టీచర్ జ్యోతి, సైన్స్ టీచర్ కమలతో పాటు ఉప గ్రంధపాలకులు ఎస్.సునీత, కృష్ణయ్య, జితేంద్ర, శశిబాబు తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కుఆర్ రాజా మాట్లాడుతూ విద్యార్ధినీ, విద్యార్ధులను పాఠశాల స్థాయి నుండే గ్రంధాలయాలకు అలవాటు చేయడం ద్వారా తరగతి పుస్తకాలలో లేని అనేక అంశాలను గ్రంధాలయ పుస్తకాల అధ్యయనం ద్వారా తెలుసుకొని వివిధ పోటీ పరీక్షలను తేలికగా ఎదుర్కోవడానికి సాధ్యపడుతుందని చెప్పారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ అవకాశం ఉన్న సందర్భాలలో గ్రంధాలయాలకు వెళ్లడం ఒక అలవాటుగా మార్చుకోవాలని ఆదేశించారు.

## ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో నూతన మార్పులు



**కోవూరు, నవంబం18 ప్రభాతవార్త :** కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన ఎంపీడీవోలు, డ్వామా ఏపీవోలు, పంచాయతీరాజ్ ఏఈలతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టనున్న పనులకు సంబంధించి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం రానున్న రోజుల్లో ఈ పథకం కింద చేపడుతున్న వివిధ పనులకు సంబంధించి మెటీరియల్స్, ఇసుక, కంకర, మెటల్ తదితర విషయాల్లో ఎవరూ తక్కువగా ఇస్తే వారి దగ్గరే కొనుగోలు చేయాలనే ప్రతిపాదనను ఈ సమావేశంలో చర్చించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో ఈ పథకం కింద చేపట్టనున్న పనులకు నూతన నిబంధన మేర పనులు సాగే అవకాశం ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఎంపీడీవోలు నగేష్‌కుమారి, నరేంద్ర, ఐదు మండలాల ఏపీవోలు, ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, తదితరులు ఉన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి సారించాలి




**కోవూరు, నవంబం18 ప్రభాతవార్త :** వ్యవసాయంలో వస్తున్న నూతన మార్పులను మహిళా రైతులు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని డీపీఎం మునిరత్నం అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం కోవూరు మహిళా ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం ప్రథమ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయంలో సాగు ఖర్చులు ఘనంగా పెరిగిపోయాయని, తెగుళ్ల కారణంగా ఆశించిన మేర దిగుబడి లేదన్నారు. దిగుబడుల కోసం పురుగుమందులు విపరీతంగా వాడడం వలన తినే ఆహారం వలన ఆరోగ్య సమస్యలు ఏర్పడి ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. రసాయన , పురుగుమందులు లేకుండా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ వ్యవసాయం సాగు చేసేలా మహిళా రైతులు దృష్టి పెట్టాలన్నారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న ఉత్పత్తులపై మహిళా రైతులు దృష్టి పెట్టి తమ ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు. భూమిలోని సారవంతాన్ని పరిశీలించి దానికి అనుగుణంగా నవధాన్యాల సాగు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టాలన్నారు. విచక్షణారహితంగా ఎరువులు , పురుగుమందులు వాడడం వలన భూమిలో ఉండే మిత్ర పరుగులు నశించిపోతున్నాయన్నారు. దీనినరి దృష్టిలో పెట్టుకుని ప్రకృతి వ్యవసాయంలో జీవామృతం, కషాయం, వేప నూనె తదితర వాటిపై మహిళా రైతులు చొరవ తీసుకోవాలన్నారు. పురుగుమందులు, రసాయనాలు లేకుండా పంటలను పండించే పరిస్థితిని మహిళా రైతులు రావాలన్నారు. ఎంపీడీవో శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ విచక్షణారహితంగా పురుగుమందులు వాడడం వలన క్యాన్సర్ బాధితులు అధికమవుతున్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రకృతి వ్యవసాయంపై చొరవ చూపాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏపీఎం సుబ్బరాజు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌పీవో అధ్యక్షురాలు శైలజ, ఎఫ్‌పీవో సీసీ శ్రీలత, వెలుగు సీసీలు మురళి, రాజశేఖర్, రాము, శోభ, సంఘమిత్ర అధ్యక్షురాలు రమ్య, మహిళా రైతులు ఉన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పోటీలు



**కోవూరు, నవంబం18 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో గ్రంథాలయ వారో త్సవాల సందర్భంగా విద్యార్థులకు జూనియర్, సీనియర్ విభాగంలో వ్యాస రచన, వక్తృత్వం ,డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేత లకు ఈ నెల 20వ తేది గ్రంథాలయ సమావేశ మందిరంలో జరిగే ముగింపు వారోత్సవాల సందర్భంగా బహుమతులు అందజేయడం జరుగుతుందని లైబ్రేరియన్ జె. సురేంద్రరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోఫియా కిరణ్మయి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## పరమాత్మ ప్రపంచమంతా ఆవరించి ఉన్నాడు



**కోవూరు, నవంబం18 ప్రభాతవార్త :** సమస్త ప్రపంచంలో పరమాత్మ అంతటా కొలువై ఉన్నాడని,ఆయనే సమస్తము, సమస్తమే ఆయనగా ఉన్నట్లు ఉంటుందని వేదాంత జ్ఞాన రత్న బ్రహ్మ శ్రీ జ్ఞాన చైతన్యానంద స్వామి అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న సత్యానంద ఆశ్రమంలో భాగవతా సప్తాహం సందర్భంగా మంగళవారం భక్తులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మానవుడు తనలో ఉన్న కల్మషాన్ని తొలగించుకుంటే లోపల ఉన్న పరమాత్మ కనిపిస్తా దన్నారు. మంచినీళ్లలో మన ప్రతిబింబం కనిపిస్తుందని, అదే మురికి నీళ్లలో మన ప్రతిబింబం కానరాద న్నారు. ఇందుకు కారణం ఆ మురికి నీరు కల్మషపూరితమై ఉంటుందని వివరించారు. మనస్సు నకు దైవస్మ రణము చేయవలెననే కుతూహలము లేనిచో మిగిలిన సాధన లేనియూ సాధ్యము కావన్నారు. ఎంతటి యోగి అయిననూ తపస్సులు, వ్రతములు చేసిన వాడైననూ వేదము చదివి మహాజ్ఞాని అయిననూ భక్తి సాధన లేనిచో బ్రహ్మతత్వాన్ని చేరుకోలేడన్నారు. భాగవతం అనగా భగవంతుని గూర్తి చెబుతుందని, భక్తితో భాగవతాన్ని నిరంతరం చదువుకున్న వారి జీవితమున ప్రశాంతంగా ఉంటుందన్నారు. ఇంకా ఈ కార్యక్ర మంలో ఆశ్రమ పీఠాధిపతి శ్రీహరి తీర్థ స్వామీజీ, పురుషోత్తమ తీర్థ స్వామీజీ ఆశ్రమ కార్యదర్శి నాగేశ్వ రరావు,ఆస్థాన పండితులు డాక్టర్ చీమకుర్తి వెంకటేశ్వరరావులు పలు సూచనలు చేశారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు 12 వేలు సంయుక్త సాయం



**కావలి, నవంబర్ 18, ప్రభాతవార్త:** కుటుంబ యజమాని అకాల మరణంతో కనీసం అంత్యక్రియలకు కూడా డబ్బుల్లేక దిక్కుతోచని స్థితిలో ఉన్న కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పీ4 కింద సంయుక్త సేవా సంస్థ అండగా నిలవడం జరిగింది.కావలి,ముసునూరు , సాయి బాబా గిరిజన కాలనీకి చెందిన ఉప్పుటూరు రాజు (45) కూలి పనులకు, ఆయన భార్య నాగమణి ఇళ్లలో పాచి పనులకు వెళ్లేవారు. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు సంతానం.ఇటీవల రాజు తీవ్ర అనారోగ్యానికి గురి కాగా, నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఈనెల 17 వ తేదీన మృతి చెందడం జరిగింది.చుట్టుపక్కల వారు వారి పరిస్థితిని గమనించి ఈ విషయాన్ని సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర దృష్టికి తీసుకురాగా ఆయన సంస్థ సభ్యులకు తెలియజేయగా సంస్థ సభ్యులు ఎం అజిత్ బాబు, ఒట్టూరు శ్రీనివాసులు, శాంతి వర్ధన్, ఎన్ ప్రమీలారాణి, సుధాకర్, విశాలాక్షి, నేలపాటి వెంకటరమేష్, లిఖిత, స్వర్ణ తిరుపతి స్వామి, స్వర్ణ ధన్యశ్రీ, స్వర్ణ రిషిత్ , నోటి ప్రసాద్ రెడ్డి సహా ఇద్దరు గుప్త దాతలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. దీంతో మంగళవారం సంస్థ అధ్యక్షుడు సురేంద్ర, సభ్యులు నోటి ప్రసాద్ రెడ్డి స్వయంగా వారి ఇంటికి వెళ్లి 12 వేల రూపాయల నగదును అందజేసి, కుటుంబానికి అండగా నిలిచారు. కష్టకాలంలో పేద కుటుంబానికి గొప్ప సాయం చేసిన సంయుక్త సేవా సంస్థ సభ్యులను కావలి నియోజకవర్గ పీ4 కోఆర్డినేటర్ గుండెమడుగుల సత్యానందం అభినందించారు.

## సామాజిక సేవలో తరిస్తున్న పడుగుపాడు సహకార సొసైటీ



**కోవూరు, నవంబం18 ప్రభాతవార్త :** పడుగుపాడు సహకార సొసైటీ గత సంవత్సరాలుగా సామాజిక సేవలో ముం దుకు సాగుతుందని జిల్లా సహకార శాఖ అధికారి గురప్ప అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని శాంతినగర్‌లో ఉన్న పార్వతి మహిళా వృద్ధుల ఆశ్రమంలో 40 మంది వృద్ధులకు ఈ చలికాలంలో ఉపయో గపడే స్వెట్టర్‌లను సొసైటీ ఆధ్వర్యంలో సహకార వారోత్సవాల సందర్భంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సొసైటీ గతంలో సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం, ఉచిత వైద్య శిబిరాలు, మొక్కలు నాటడం, వృద్ధులకు దుప్పట్లు, స్వెట్టర్లు పంపిణీ చేయడం ఇతరులకు స్ఫూర్తిదాయకం అన్నారు. అనంతరం వృద్ధులకు స్వెట్టర్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నాగారెడ్డి శ్యామ్‌సు ందర్‌రెడ్డి, డీఎస్ఈవో తిరుపాల్‌రెడ్డి, ఎస్‌డీఎల్‌సీవో సుభాషిణి, సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి,ముదివర్తి సొసైటీ సీఈవో సురేష్‌రెడ్డి, డైరెక్టర్ జయప్రకాష్, రైతులు, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారు.

## మెనూను తప్పక అమలు చేయాలి




**కోవూరు, నవంబం18 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పక అమలు చేసేలా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి-2 చెంచులక్ష్మమ్మ అన్నారు. కోవూరు మండలం పడుగు పాడు పంచాయతీ నేతాజీనగర్‌లో ఉన్న ఉర్దూ పాఠశాలను మంగళవారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ప్రాథమిక దశ నుంచి చదవడం, రాయడంపై ప్రత్యేక దృష్టి పెట్టేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, నవంబర్ 18 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో కార్తీక మంగళవారం పర్వదినం సందర్భంగా ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకిషోర్ స్వామి, ఫణీంద్రస్వామి, భక్తులు ఉన్నారు.

## ఏఎస్‌పేట జెడ్పీ హైస్కూల్లో పుస్తక ప్రదర్శన



**అనుమసముద్రంపేట, నవంబరు18ప్రభాతవార్త:** ఏఎస్‌పేట శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం లైబ్రేరియన్ ఒ.శ్రీనివాసరాజు స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. బాలసాహిత్యం, జనరల్ నాలెడ్జ్, జనరల్ సైన్స్, వ్యక్తిత్వ వికాస గ్రంథాలు, జీవిత చరిత్రలు ప్రదర్శించారు. అనంతరం హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రుక్మిణి పిల్లలతో సామూహిక పుస్తకపఠనం చేయించారు.అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రంథాలయ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు, నాణేల సేకరణకర్త ఎం.డి.వాయిజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నవోదయ విద్యాల ప్రవేశపరిక్ష హాల్‌టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోండి

**మర్రిపాడు, నవంబరు18ప్రభాతవార్త:** మర్రిపాడు మండల పరిధిలోని కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతి ప్రవేశానికి డిసెంబర్13న ప్రవేశ పరిక్ష జరుగుతుందని అందుకు సంబంధించిన హాల్‌టిక్కెట్లను మంగళవారం నుండి (నవంబరు 18నుండి) పొందవచ్చన్నారు. దరఖాస్తున్న చేసుకున్న విద్యార్థులు హాల్ టిక్కెట్లను అన్ని కామన్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా విద్యార్థి రిజిస్ట్రేషన్ నెంబర్, పుట్టిన తేదీని ఉపయోగించి పొందవచ్చన్నారు. జవహర్‌నవోదయ విద్యాలయంలో కూడా హాల్‌టిక్కెట్లు పొందవచ్చున్నారు. మరిన్ని వివరాలకు 68886194201, 9493514644, 8985007588 నెంబర్లను సంప్రదించాలని ఆమె కోరారు.

## వైసీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

**వింజమూరు, నవంబర్ 18, ప్రభాతవార్త :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు పీజేఆర్ సుధాకర్‌బాబు వర్కింగ్ ప్రెసిడెంట్ కోమూరి కనకారావు ఆదేశాల మేరకు ఉదయగిరి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఒంగోలు రాఘవేంద్ర ఆధ్వర్యంలో ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ యువ నాయకులు మేకపాటి అభినవరెడ్డి ఆధ్వర్యంలో వింజమూరులోని బంగ్లా సెంటర్ వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నేడు బుధవారం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి ఇర్మియా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పందిటి కామరాజు హాజరవుతారన్నారు. కావున ఉదయం నియోజకవర్గంలోని అన్ని మండలాల గ్రామాల ఎస్ఎస్ఎల్ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు యువత పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కార్తీక మాస అన్నదానం సకల పుణ్యప్రాప్తం



**వింజమూరు, నవంబర్ 18, ప్రభాతవార్త :** కార్తీక మాసంలో అన్నదానం చేసినట్లయితే సకల పుణ్యాలు ప్రాప్తిస్తాయని భక్తులు విశ్వ సిస్తారు. అందులో భాగంగానే కార్తీక మాసం పురస్కరించుకుని వింజమూరులోని గాయత్రీ నగర్ నందలి వేద గాయత్రి అయ్యప్ప స్వామి సన్నిధిలో అన్నదాన కార్యక్రమాన్ని వింజ మూరు మండల వైసీపీ కన్వీనర్ రేవునూరి శ్రీనివాసులురెడ్డి అనూష దంపతులు కుమారుడు కాస్యపురెడ్డి కుమార్తె తాహిత్య ఉభయకర్తలుగా వ్యవహారించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక మాసం శుభ మాసమని, ఈ మాసంలో అన్నదాన కార్యక్రమం పరమపుణ్య కార్యక్రమంగా ఉంటుందని ఈఆలోచనతో ఈ చిరు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.ముందుగా హరిహర పుత్ర అయ్యప్ప స్వామికి అభిషేకములు జరిపించి ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోవిందస్వామి భక్తులు భవాని మాలధారులు శివమాలదారులు అయ్యప్ప మాలధారులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, గణపం రమేష్‌రెడ్డి, ఎం వీరారెడ్డి, చీమల హజరత్‌రెడ్డి, గువ్వల కృష్ణారెడ్డి, లెక్కల సుధా కర్‌రెడ్డి, వెంకటేష్ శివారెడ్డి, అనిమిరెడ్డి భక్తులు తదితరులు ఉన్నారు.

## విద్యార్ధులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు



**వింజమూరు, నవంబర్ 18, ప్రభాతవార్త :** వింజమూరులోని శాఖాగ్రంధాలయంలో గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం విద్యార్ధులకు వ్యాసరచన చిత్రలేఖనం, క్విజ్ పోటీలను నిర్వహించారు. గ్రంధాలయాధికారి జ్యోతి కొండయ్య ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్ధులకు పోటీ పరీక్షల పట్ల ఆసక్తిని కలిగించేలా తద్వారా వారిలోనే ప్రతిభను బయటకు తీయవచ్చు అని ఆయన తెలిపారు. విద్యార్ధుల్లో అంతర్గతంగా ఉన్న ప్రతిభను ఈ పోటీ పరీక్షలు ద్వారా బయటకు తీయవచ్చు అన్నారు. అలాగే చిత్రలేఖన క్విజ్ పోటీలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులో పోటీ పరీక్షలు అంటే భయాన్ని పోగొట్టే వారిలో ధైర్యాన్ని నింపే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్ధులు ఉన్నారు.

## వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్య భక్తులకు ప్రాధాన్యత

**మొదటి మూడు రోజులకు ఆన్ లైన్ లో ఈ-డిప్ ద్వారా టోకెన్లు జారీ**
**చివరి ఏడు రోజులు వైకుంఠం2 ద్వారా వైకుంఠ ద్వారా దర్శనాలు**
**అన్నమయ్య భవన్‌లో జరిగిన టిటిడి బోర్డు మీటింగ్**
**పాల్గొన్న కోవూరు ఎమ్మెల్యే, బోర్డు సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి**



**కోవూరు, నవంబం18 ప్రభాతవార్త :** రాష్ట్ర సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు నిర్వహించనున్న పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్య భక్తులకే ప్రాధన్యతనిస్తున్నట్లు టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు వెల్లడించారు. వైకుంఠ ద్వార దర్శన విధి విధానలపై మంగళవారం ఉదయం తిరుమలలోని అన్నమయ్యభవన్‌లో టీటీడీ చైర్మన్ బి. ఆర్ నాయుడు అధ్యక్షతన, ఈఓ అనిల్ సింగాల్‌తో కలిసి ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కోవూరు ఎమ్మెల్యే, టిటిడి బోర్డుసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొని వివిధ అంశాలపై చర్చించారు.డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు 10 రోజులకు గాను 182 గంటల దర్శన సమయంలో దాదాపు 164 గంటల దర్శనం సామాన్య భక్తులకు కేటాయిస్తున్నట్లు చెప్పారు. మొదటి మూడు రోజులు శ్రీవాణి దర్శనాలను, రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనాలు రద్దు చేస్తున్నామన్నారు. ఈ పది రోజుల పాటు శ్రీవారి ఆలయంలో ఆర్జిత సేవలు, ప్రివిలేజ్ దర్శనాలు రద్దు చేస్తున్నామని పేర్కొన్నారు. స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖు లకు మినహా సిఫార్సు లేఖలు స్వీకరించబడవని, మొదటి మూడు రోజులకు అన్ని టోకెన్లు కేవలం ఆన్ లైన్ ఈడిప్ ద్వారానే కేటాయింపు జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్లలో పారదర్శకత పాటించేందుకు మొదటి మూడు రోజుల కుగాను భక్తులు టీటీడీ వెబ్ సైట్, మొబైల్ యాప్, వాట్సాప్ ద్వారా ఈడిప్ కోసం రిజి స్ట్రేషన్ చేసుకోవచ్చని, తెలుగు, తమిళ్, కన్నడ,హిందీ, ఇంగ్లీష్ భాషల్లో రిజిస్ట్రేషన్‌కు అవకాశం ఉంద న్నారు. నవంబర్ 27 నుండి 1వ తేది వరకు భక్తులు టోకెన్ల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని వెల్లడించారు. జనవరి 6, 7, 8 తేదీల్లో రోజుకు 5వేల టోకెన్ల చొప్పున స్థానికులు First In First Out పద్ధతిలో బుక్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని పరకామణి కేసును నిష్పక్షపాతంగా విచారణ చేసి బాధ్యులపై తగుచర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి నివేదించేందుకు బోర్డు నిర్ణయించింది. ఈ కేసులో ఎంతటి వారున్నా బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేయాలని తీర్మానం చేశారు. 27వ తేదిన అమరావతిలోని శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆల యంలో రెండో ప్రాకారం నిర్మాణానికి భూమిపూజలో రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడు పాల్గొంటారని పేర్కొన్నారు.

## పచ్చదనం ,పరిశుభ్రతపై ఒక్క రోజు శిక్షణ



**సంగం నవంబర్ 18 ప్రభాతవార్త** సంగం మండలం ఎంపిడిఓ కార్యాలయంలో పచ్చదనం,పరిశుభ్రతపై ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాన్ని సర్పంచ్‌లకు నిర్వహించారు. ఈకార్యక్రమంలో జాతిపితమ హాత్మ గాంధీ,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు మొదట పూలమాలలు వేశారు.అనంతరం ఎంపిడిఓషాలెట్ మాట్లాడుతూ ప్రతి పల్లె ఆరోగ్యంగా ఉండాలంటే పచ్చదనం,పరిశుభ్రత చాలా అవసరమని అన్నారు. ప్రస్తుత సీజన్‌లో మరింత అవసరమని ఆమె సూచించారు. సర్పంచ్‌లు పాల్గో న్నారు.

## విద్యుత్ శాఖ స్పోర్ట్స్ మెన్లందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన రాఘవేంద్రం



**నెల్లూరు, నవంబర్ 18, ప్రభాతవార్త–వైద్యం** నెల్లూరు జిల్లా విద్యుత్ శాఖ ఉద్యోగులు ఇటీవల నిర్వహిం చిన ఇంటర్ సర్కిల్ క్రీడా పోటీలలో విశిష్ట ప్రదర్శన కనబరుచుతూ అనేక ట్రోఫీలను గెలుచుకు న్నారు. వారు సాధించిన ఈ విజయాలను గుర్తించి, గెలుపొందిన ట్రోఫీలను జిల్లా స్పోర్ట్స్ ప్రెసిడెంట్ జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ కే. రాఘవేంద్రం మర్యాదపూర్వకంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీ రాఘవేంద్రం క్రీడల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యుత్ శాఖ స్పోర్ట్స్ మెన్లందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. క్రీడలు ఉద్యోగులలో శారీరక దృఢ త్వంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావన, మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొ న్నారు. భవి ష్యత్తులో కూడా ఇలాంటి క్రీడా ఈవెంట్లలో మరింత ఉత్సాహంతో పాల్గొని నెల్లూరు జిల్లాకు మరిన్ని ప్రతి ష్ఠలు తీసుకురావాలని స్పోర్ట్స్ కౌన్సిల్ తరపున సూచించారు ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (టెక్నికల్) శ్రీ శేషాద్రి బాలచంద్ర, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీ మురళి, జిల్లా స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ ఇంజనీర్ (నెల్లూరు టౌన్) శ్రీ శ్రీధర్, స్పోర్ట్స్ సెక్రటరీ శ్రీ వేలు, అలాగే జిల్లాలోని అనేక క్రీడాకారులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ నిర్వహిస్తే చర్యలు: ఎమ్మెల్యే



**సైదాపురం, నవంబర్ 18, ప్రభాతవార్త** సైదాపురం మండలంలో నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తూ అక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ హెచ్చరించారు. మండల పరిధిలోని సిద్దలయ్య కోన సమీపంలో ఉన్న శ్రీ ఒగ్గు కృష్ణయ్య మైకామైన్, పొక్కందల గ్రామ సమీపంలో ఉన్న రుద్రపాటి నరేంద్రకుమార్ జోషిమైకా మైన్, అలాగే పీబీజే మైకా మైన్‌లకు సంబంధించి కార్యకలాపాలను ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆకస్మికంగా మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గనుల యాజమాన్యం నిర్వహణ అనుమతుల పరిస్థితి సేఫ్టి ప్రమాణాలు, కార్మికుల భద్రత వంటివి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎవరైనా మైనింగ్ నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. మైనింగ్ నిర్వహించే వాళ్ళు ప్రభుత్వ అనుమతులు ఒక చోట తీసుకుని, మరొక చోట మైనింగ్ తవ్వకాలు నిర్వహిస్తున్నారని అన్నారు. అదే విధంగా సిద్దలయ్య కోనలో గుడికి సంబంధించి భూములను కూడా వదలకుండా ఆక్రమించుకుని కొంత మంది మైనింగ్ చేస్తున్నారని తెలిపారు. అక్రమ మైనింగ్ నిర్వహిస్తూ కోట్లు సంపాదిస్తూ ప్రభుత్వాన్ని కూడా మోసం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ నిర్వహిస్తున్న వారిపై మైనింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ విషయంపై ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఆయన తెలిపారు. ఆయన వెంట మైనింగ్ ఈడీ శ్రీనివాసరావు, తహసీల్దార్ ఎం.సుభద్ర, మండల టీడీపీ అధ్యక్షులు కొండూరు సుబ్రహ్మణ్యం రాజు, సొసైటీ అధ్యక్షుడు అమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు, ఆర్ఐ ప్రదీప్‌కుమార్, టీడీపీ నాయకులు శ్రీనివాసులునాయుడు, వరిగొండ సురేంద్ర, విజిల్‌రెడ్డి, రాముర్రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో ఉద్యోగులు,కార్మికులకు ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహణ



**నెల్లూరు, నవంబర్ 18, ప్రభాతవార్త – విద్య :** మంగళవారం నగరంలోనిస్థానిక ఆర్టీసీ ప్రధాన బస్టాండులో ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆసంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు, కార్మికులకు, విశ్రాంత ఉద్యోగులకు ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిధిగా పాల్గొని రిబ్బన్‌కట్‌చేసి వైద్యశిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతు సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల శ్రేయస్సుకోసం ఉచిత వైద్యశిబిరాలను ఏర్పాటుచేయటం సంతోషదాయకమన్నారు. సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి మాట్లాడుతు తాము అడిగిన వెంటనే వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేసేందుకు ముందుకు వచ్చిన మెడిక వర్, జయభారత్, ఎల్‌వి.ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్, ఇఎస్ఐ వైద్యశాలల నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. సంస్థలో పనిచేస్తున్న వారు ఆరోగ్యంగా ఉంటేనే సంస్థకూడా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. భవిష్యత్‌లో ఇటువంటి కార్యక్రమాలను మరిన్ని ఏర్పాటుచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జోనల్‌ఈడి జి.నాగేంద్ర ప్రసాద్, రీజనల్ మేనేజర్ షేక్.షమీమ్, డిప్యూటీ సిటిఎం (ఓఅండ్ సి) ఎం.రవికాంత్, డిప్యూటీ సిటిఎం కే.రమేష్, నెల్లూరు 1 డిపో డిఎం వెంకటేశ్వర్లు, 2డిపో డిఎం షేక్ .కరిమున్నీసా సిఐలు శ్రీధర్, సునీత, సూపర్‌వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోటి తీర్ధంలో పొలం పిలుస్తోంది




**చేజర్ల నవంబర్ 18 ప్రభాతవార్త** చేజర్ల మండలం కోటి తీర్దం,య నమదల గ్రామల రైతు సేవా కేంద్రంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి హిమబిందు పాల్గొని మాట్లాడుతు రైతులందరు వరి నారుమడి లో జింకు లోపం ఉన్నట్లు అయితే చిలెటెడ్ జింకు 12 శాతం స్ప్రేయర్ చేసుకోవాలని తెలిపారు. అదే విధంగా వరి పంట వేసిన ప్రతి ఒక్క రైతులకు ఎకరాకి మూడు యూరియా బస్తాలు చొప్పున ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. కోటి తీర్దం రైతు సేవా కేంద్రంలో నందు ఖరీఫ్ ఈ పంట నమోదు చేసిన వాటిన సోషల్ ఆడిట్ మరియు గ్రామ సభ నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయ అధికారులు రూప,హసన్,రైతులు పాల్గొన్నారు.

## సంగం బ్యారేజి నుండి కావలి కాలువకు నీటిని విడుదల చేసిన కావలి, ఉదయగిరి ఎమ్మెల్యేలు




**సంగం నవంబర్ 18 ప్రభాతవార్త** సంగం బ్యారేజి నుండి కావలి కాలువకు సాగునీటిని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి నీటిని విడుదల చేశారు. మొదట కాలువ రెగ్యులేటర్ వద్ద గంగమ్మకు పూజలు చేసి అనంతరం కావలి కాలువకు నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమెల్యేలు మాట్లాడుతు రైతుల సాగుకు సమయానికి సాగునీరు అందిస్తామని తెలిపారు.
17 నెలల కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని వారు ప్రశంసించారు. గత ప్రభుత్వం ఇరిగేషన్‌ను పట్టించుకోలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం హయంలో నీటి సంఘాల నేతృత్వంలో చెరువులన్ని బాగు చేసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖా మంత్రి నారాలోకేష్ నేతృత్వంలో రాష్ట్రం అని రంగాలలో ముందుకు పోతుందని అన్నారు. దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సహకారంతో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రస్తుతం చంద్రబాబునాయుడు పాలన రామ రాజ్యాన్ని తలపిస్తుందని అన్నారు.రెండోవ పంటకు సాగునీరు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. సోమశిల డ్యామ్ ప్రస్తుతం 75 టిఎంసిల నీటితో కళకళలాడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో సోమశిల ప్రాజక్టు చైర్మన్ కేశవ చౌదరి, సోమశిల ఎస్ఇ రమణారెడ్డి, ఏ.ఇ వినయ్‌కుమార్ , సీనియర్ నాయకులు మధుబాబునాయుడు, జై చంద్రారెడ్డి, డిస్ట్రిబ్యూటరీ నీటి సంఘాల అధ్యక్షులు, సంగం మండలం టిడిపి అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి, సంగం సొసైటీ అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాస్‌యాదవ్, సీనియర్ నాయకులు కర్నాటి రవీంద్రరెడ్డి ,సాగునీటి సంఘం అధ్యక్షులు ఎస్‌కె .బాబు, ఎఎంసి డైరెక్టర్ ఉక్కాల శ్రీనివాసులు, సూరాయపాళెం పవన్‌కుమార్, మైనార్టీ అధ్యక్షులు పఠాన్ ఫయాజ్, టిడిపి,జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో అభివృద్ధి పథంలో పడుగుపాడు సహకార సొసైటీ




**కోవూరు, నవంబం18 ప్రభాతవార్త :** జిల్లాలోని అన్ని సొసైటీల్లో పడుగుపాడు సహకార పరపతి సంఘం అభివృద్ధి పథంలో ముందంజలో ఉందని జిల్లా సహకార శాఖ అధికారి గురప్ప తెలిపారు. కోవూరులోని శాంతి నగర్‌లో ఉన్న పడుగుపాడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో మంగళవారం 72వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా సహకార జెండా ఆవిష్కరణ సందర్భంగా ప్రతిజ్ఞ, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘం యొక్క ప్రధాన ఉద్దేశం సహకార సంఘం యొక్క ప్రయోజనాన్ని ప్రజలందరికీ తెలియజేయాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతున్నారన్నారు. సహకార సంఘాలు ఒకరి కోసం అందరూ అందరి కోసం ఒకరు అనే నినాదాలతో ముందుకు సాగుతున్నాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకార సంఘాల బలోపేతానికి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ఇటీవల కాలంలో ఈ సొసైటీ ఆధ్వర్యంలో ఇనమడుగులో పెట్రోల్ బంక్ ఏర్పాటు, రానున్న రోజుల్లో సొసైటీ ఆధ్వర్యంలో గ్యాస్ ఏజెన్సీ , రేషన్ షాపు వంటి నూతన వ్యాపారాలపై దృష్టి సారించడం జరుగుతుందన్నారు. రైతులు కూడా సొసైటీ అందిస్తున్న సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. సొసైటీ పరిధిలోని రైతులకు బంగారు ఆభరణాలపై తక్కువ వడ్డీకే రుణాలు అందించడేమ కాకుండా ప్రత్యేకంగా లాకర్ నెకర్యం కూడా ఉందని దీనిని రైతులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని, నూతనంగా ఏర్పడిన సొసైటీ పాలకవర్గం సొసైటీని మరింత అభివృద్ధి పథంలో పయనించేందుకు చొరవ తీసుకోవాలని సూచించారు. అంతకుముందు సొసైటీ ఆవరణంలో జెండా ఆవిష్కరణ చేసి ప్రతిజ్ఞ చేశారు.మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. సొసైటీ చైర్మన్ నాగారెడ్డి శ్యామ్‌సుందర్‌రెడ్డి, డీఎస్ఈవో తిరుపాల్‌రెడ్డి, ఎస్‌డీఎల్‌సీవో సుభాషిణి, సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి,ముదివర్తి సొసైటీ సీఈవో సురేష్‌రెడ్డి, డైరెక్టర్ జయప్రకాష్, రైతులు, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారు.

## వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయాలి




**కోవూరు, నవంబం18 ప్రభాతవార్త :** పదవ తరగతిలో మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా ఉప విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు నాయక్ తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించడానికి అభ్యసనంలో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రణాళికను అనుసరించి వారిలో అభ్యసన సామర్థ్యాలను మరింత పెంపొందించేలా దృష్టి పెట్టాలన్నారు. ప్రాథమిక స్థాయి నుంచి ప్రతి విద్యార్థిలో చదవడం, రాయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇటీవల శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదుల్లో అమలు చేసేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలన్నారు. అంతకుముందు ఆయన పదవ తరగతి విద్యార్థులతో మమేకమై వారి యొక్క సాధన, అభ్యసనపై విద్యార్థులతో చర్చించి వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేలా దృష్టి పెట్టారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సయ్యద్ జుల్ఫికర్ ఆలీ, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఎస్సైను అభినందించిన దేశం నేతలు



**కోవూరు, నవంబం18 ప్రభాతవార్త :** కోవూరు ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ముత్యాలరావును మంగళవారం మండల టీడీపీ అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు సునీల్‌కుమార్‌రెడ్డిలు పుష్పగుచ్ఛం, స్వీట్లతో అభినందించారు. ఈ సందర్భంగా శాంతి భద్రత, తదితర విషయాలపై ప్రత్యేకంగా చర్చించారు. ఇనమడుగు గ్రామ టీడీపీ నేతలు పి. మునీంద్ర, ఉప సర్పంచ్ చేజర్ల మోహన్, షేక్. హనీఫ్, షేక్, సుభాన్, ఎన్,. రమేష్‌లు ఉన్నారు.

## రాష్ట్ర ఆర్చరీ ఛాంపియన్ షిప్ పోటీల్లో సత్తా చాటిన జిల్లా క్రీడాకారులు



**నెల్లూరు,నవంబరు18 ప్రభాతవార్త–విద్య** 16నుండి 18 వరకు నూజివీడులోని శ్రీ పార్ధసారథి ఇన్‌స్టిట్యూట్‌ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జూనియర్,సీనియర్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ పోటీల్లో రికర్వ్‌రౌండ్‌లో జిల్లా కుచెందిన క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచి ఐదు పతకాలను సాధించి సత్తా చాటారు. జూనియర్ రికర్వ్ రౌండ్ విభాగంలో పి.రాకేష్ బంగారు పతకం, ఆర్.సాయి మౌర్య వెండిపతకం,కె.తరుణీష్‌జాత్సా కాంస్య పతకాలను సా ధించారు. అలాగే సీనియర్ రికర్వ్‌రౌండ్‌లో పి.రాజేష్ బంగారుపతకం, ఆర్.సాయిమౌర్య వెండి పతకాన్ని సాధించి సత్తాచాటారు. నెల్లూరుజిల్లా ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్ష్య,కార్యదర్శులు పల్లంరెడ్డి శ్రీహర్ష,పావు రాల వేణులు మాట్లాడుతు రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారులు ఐదుపతకాలు సాధించటం గర్వకార ణమన్నారు. ఈ పోటీల్లో విజేతలైన జూనియర్స్ విభాగం క్రీడాకారులు డిసెంబరు 22నుండి 30 వరకు చత్తీస్‌ఘడ్‌లో నిర్వహించనున్న జాతీయ ఆర్చరీ పోటీల్లో పాల్గొంటారన్నారు. సీనియర్ క్రీడాకా రులు డిసెంబరు10నుండి 19 వరకు హైదరాబాద్‌లో నిర్వహించనున్న జాతీయస్థాయి సీనియర్ ఆర్చరీ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.జిల్లా క్రీడాకారులు జాతీయస్థాయిపోటీల్లో కూడా విజయం సాధించాలని వారు కోరారు.

## సైదాపురంలో గ్రంధాలయ వారోత్సవాలు



**సైదాపురం, నవంబర్ 18, ప్రభాతవార్త** మండల కేంద్రమైన సైదాపురంలోని గ్రంధాల యంలో 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు లైబ్రేరియన్ ధనమ్మ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ బాలసుబ్రహ్మణ్యం, పాల్గొని విద్యార్థులకు పుస్తకాల ప్రాముఖ్యతను తెలియజేశారు. అలాగే విద్యార్థులకు డ్రాయింగ్ పుస్తకాల ప్రదర్శన నిర్వహించారు.

## నేడు 175 నియోజకవర్గాల్లో రైతుల పండుగ

**2వ విడత అన్నదాత సుఖీభవ నిధుల విడుదల**
**రాష్ట్రషంలో 46.22లక్షల మంది రైతన్నలకు రూ.3077 కోట్లు**
**జిల్లాలో 1,95,866 రైతులకు రూ.130.20 కోట్లు**
**వైఎస్ఆర్ కడపజిల్లా కమలాపురం నుంచి జమ చేయనున్న సీఎం చంద్రబాబు**
**విశాఖపట్నం సిఐఐ సమ్మిట్‌తో రాష్టానికి పెట్టుబడుల వరద**
**రెండు రోజుల్లోనే 613 ఒప్పందాలు, రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు**
**రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**



**నెల్లూరు, నవంబర్ 18, ప్రభాతవార్త– వైద్యం :** రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో బుధవారం రైతులకు పండుగరోజు అని, రెండో విడత అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ నిధులను రైతన్నల ఖాతాల్లో సీఎం నారా చంద్రబాబునాయుడు జమ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మం త్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు.మంగళవారం ఉదయం నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాల యంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. అన్నదాతసుఖీభవ పిఎం కిసాన్, విశాఖపట్నం సిఐఐ సమ్మిట్ విజయవంతం మొదలైన అంశాలపై మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు మొదటి ఏడాదిలోనే రైతులకు అన్న దాత సుఖీభవ పిఎం కిసాన్ మొదటివిడత 46లక్షల మందికి 7వేలు చొప్పున జమ చేయగా, బుధవారం రెండోవిడత 46,22,904మంది రైతులకు రూ.7వేలు చొప్పున 3077 కోట్లు నగదును వైఎస్ఆర్ కడపజిల్లా కమలాపురం నుంచి సీఎం నేరుగా రైతుల ఖాతాలకు జమ చేస్తారని చెప్పారు. తమిళనాడు రాష్ట్రం కోయం బత్తూరు నుంచి ప్రధాని మోదీ పిఎం కిసాన్ నగదును విడుదల చేయనున్నట్లు చెప్పారు. ఈ రెండు కార్యక్ర మాలను రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు చెప్పారు. ఆత్మకూరులోని వ్యవ సాయ మార్కెట్‌కమిటీ సముదాయంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో తాను, అధికారులు,రైతులు పాల్గొంటారని మంత్రి చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 34223 మంది రైతులకు 22.95 కోట్లు జమచేయనున్నట్లు ఆయన చెప్పారు.

**..విశాఖపట్నం సిఐఐ సమ్మిట్‌తో రాష్ట్రానికి పెట్టుబడుల వరద..**

**..రెండు రోజుల్లోనే 613 ఒప్పందాలు, రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు** సీఎం నారా చంద్రబాబునాయుడు పాలనా దక్షతతో విశాఖపట్నంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సీఐఐ సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వచ్చాయని, ఇది 16నెలల సీఎం కృషిగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. సిఐఐ సమ్మిట్‌కు ఒకరోజు ముందే 3లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రావడం , సంతకాలు జరిగిపోవడం గర్వకారణంగా ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సిఐఐ సమ్మిట్‌లో రూ.13,25,716 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదుర్చుకోవడం ఒక చరిత్రగా మంత్రి చెప్పారు. ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వ సహకారం, సీఎం చంద్రబాబు నాయుడు బ్రాండ్ ఇమేజ్, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్ పెట్టుబడిదారులతో నిరంతరం జరిపిన సంప్రదింపులతో ఇది సాధ్యమైందన్నారు. సీఎం చంద్రబాబు దూరదృష్టితో ఏపీ మళ్లీ దేశంలోనే నెంబర్ వన్ అవుతోందని చెప్పారు. ఈ కోట్లాది రూపాయల పెట్టుబడుల ద్వారా దాదాపు 16 లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రం వదిలి వెళ్లిపోయిన పరిశ్రమలు తిరిగి రాష్ట్రానికి వసున్నాయంటే అది చంద్రబాబు పాలనా నైపుణ్యమని చెప్పారు. పారిశ్రామిక ప్రగతే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని, విశాఖ సీఐఐ సమ్మిట్ స్ఫూర్తితో 2029 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్య సాధన సాకారమవుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

## శ్రీకృష్ణ మందిర వార్షికోత్సవ వేడుకలకు తరలి రావాలి




**కావలి, నవంబర్ 18, ప్రభాతవార్త:** కొండాపురం మండలం, భీమవరపాడు గ్రామంలో 95 సంవత్సరాల వయస్సు ఉన్న విడవల పాటి వెంకయ్య నిర్మించిన శ్రీకృష్ణ మందిరం మూడవ వార్షికోత్సవ వేడుకలు నేడు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుగుతాయని ఈ వేడుకలకు కొండాపురం మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు పాల్గొని భగవంతుడి దీవెనలు పొందాలని నిర్వాహకులు మంగళవారం తెలియజేశారు.ఈ ఆలయ నిర్మాణం భగవంతుడు సంకల్పంతో జరిగినట్లు గ్రామ ప్రజలు వెల్లడించారు.కృష్ణ మందిరం నిర్మాణానికి దారి తీసిన ఒక ఆసక్తికర సంఘటన కూడా జరిగినట్లు తెలియజేశారు.భీమవరప్పాడు గ్రామానికి చెందిన విడవలపాటి వేంకయ్య ఓ రైతు 92 సంవత్సరాల వయస్సులో అనారోగ్యంనికి గురయ్యాడని అప్పటి వరకు సంపూర్ణ ఆరోగ్యం తో ఉన్న ఆయన ఎందుకిలా జరిగిందని ఆలోచనతో భక్తి మార్గంలో వెళ్లారన్నారు. కొద్దికాలంలోనే కోలుకొని కృష్ణ తత్వం నిమగ్నమయ్య గ్రామంలో శ్రీకృష్ణ మందిరం నిర్మించాలని సంకల్పం జరిగిందని తెలియజేశారు.కుటుంబ సభ్యులు సహకారంతో ప్రారంభ్నిచిన మందిరం నిర్మాణం జరిగింది అన్నారు.మాలాద్రి అనే దాత శ్రీకృష్ణుడు రాతి విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అప్పటినుండి ఆయన గుడిలోనే కృష్ణుడి సేవలో గడిపేవాడు అని తెలియజేశారు.ఆ భక్తి పారావాస్యంలో ఆనందంగా జీవితం సాగుతోందని,ప్రజలందరూ కృష్ణ తత్వం అలవార్చుకొని ఆనందమయ జీవితాన్ని అలవారుచుకోవాలని వెంకయ్య ప్రచారం చేస్తూ 96 సంవత్సరాల వయస్సులో సత్ సంకల్పం భోది స్తున్నారు. ఇటీవల సంభవించిన తుఫాన్ కారణంగా తన ఇంటి పైకప్పు కూలిన సంఘటనలో తమ ప్రాణాలు కూడా ఆ కృష్ణ భగవానుడే కాపాడినట్లు వెంకయ్య తెలియజేశారు.

## రోడ్ ఆక్రమణలు తోలగింపు కమిషనర్




**నెల్లూరు కార్పొరేషన్,నవంబర్ 18,ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక జనార్ధన్ రెడ్డి కాలనీ ప్రాంతంలో జరుగుతున్న రోడ్డు ఆక్రమణల తొలగింపు పనులను మంగళవారం పర్యవేక్షించారు.టౌన్ ప్లానింగ్ విభాగం ఆధ్వర్యంలో రోడ్డు మార్జిన్ మార్కింగ్, డ్రైన్ కాలువల మార్కింగ్ పనులను కమిషనర్ పరిశీలించి వివిధ సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలు, కార్పొరేషన్ స్థలాలు, రోడ్లు డ్రైను కాలువలను ఆక్రమిస్తూ చేపట్టిన నిర్మాణాలను తప్పనిసరిగా కూల్చివేస్తామని హెచ్చరించారు. నెల్లూరు నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఈ.ఈ రహంతు జానీ, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

**– అపోలో సెంటర్ ప్రాంతంలో పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక అపోలో సెంటర్ ప్రాంతంలో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా కూడలిలో టమేటా, కూరగాయలు అమ్ముతున్న నిర్వాహకులు పరిసరాలను అత్యంత అపరిశుభ్రంగా ఉంచటాన్ని గమనించిన కమిషనర్ నిర్వాహకులను పిలిచి మాట్లాడారు. బహిరంగ ప్రదేశాలలో కుళ్ళిపోయిన కూరగాయలను వేయడం, పరిసరాలను అపరిశుభ్రం చేయటం నేరమని వారిని మందలించారు. మరోసారి పరిసరాలను అపరిశుభ్రం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు. వీధి వ్యాపారుల దుకాణాల నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని శానిటేషన్ విభాగం సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు.

**– హరనాథపురం ప్రాంతంలో కమిషనర్** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా మంగళవారం స్థానిక హరనాథపురం ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక అన్నా క్యాంటీన్ ను అనుకొని నూతనంగా డ్రైను కాలువలపై ఏర్పాటు చేసిన టీ స్టాల్, ఫ్రూట్స్ స్టాల్స్ లను కమిషనర్ పరిశీలించి నిర్వాహకులతో మాట్లాడారు. డ్రైన్ కాలువలను దాటి రోడ్లపై ఏలాంటి దుకాణాల ఏర్పాటు, నిర్మాణాలు చేపట్టరాదని,ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించు కోవాలని నిర్వాహకులను కమిషనర్‌హెచ్చరించారు.నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగంఎస్. ఈ రామ్మోహన్‌రావు, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారి వేణు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేస్తే చర్యలు తప్పవు : కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్,నవంబర్ 18,ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాలలో ధూమపానం చేస్తే చర్యలు తప్పవని కమిషనర్ వై.ఓ నందన్ హెచ్చరించారు.పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక ఆత్మకూరు బస్టాండ్ వద్ద ఉన్న తృప్తి కాంటీన్‌ను కమిషనర్ మంగళవారం సందర్శించారు. ఆ ప్రాంతంలోని ఒక టీ స్టాల్ వద్ద బహిరంగంగా ధూమపానం చేస్తున్న వ్యక్తులను గుర్తించి దుకాణం నిర్వాహకులను కమిషనర్ హెచ్చరించారు. దుకాణంలో విక్రయిస్తున్న పొగాకు ఉత్పత్తులను జప్తు చేసుకోవాలని శానిటేషన్ విభాగం సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. నిర్వాహకుని విజ్ఞప్తి మేరకు మొదటి తప్పిదంగా భావించి చర్యలు తీసుకోకుండా మందలించి వదిలేశారు. మరోసారి బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేసేలా పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే దుకాణాన్ని సీజ్ చేస్తామని కమిషనర్ హెచ్చరించారు.